# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 205, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ బుధవారం -20 - నవంబర్ - 2024

Published From, Srikakulam : Circulated at,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool , Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## వేలాది మంది ప్రభుత్వ ఉద్యోగులు ఔట్..

# తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు!




హైదరాబాద్ : తెలంగాణ హైకోర్టు సంచలన నిర్ణయం తీసుకుంది. కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ జారీ చేస్తూ గత కేసీఆర్ సర్కార్ తీసుకువచ్చిన జీవో 16ను కొట్టి వేసింది. కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ రాజ్యాంగ విరుద్ధమని కోర్టు ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. 2014 ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన కేసీఆర్ సర్కార్ వివిధ ప్రభుత్వ విభాగాల్లో మిగతా..2లో

## మరింత ఆలస్యంకానున్న మెగా డీఎస్సీ..

# 6 నెలల తర్వాతే నోటిఫికేషన్?



అమరావతి, నవంబరు 19: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో షెడ్యూల్ ప్రకారం మెగా డీఎస్సీ 2024 నోటిఫికేషన్ మరికొన్ని గంటల్లో (నవంబర్ 6) విడుదలవుతుందనగా.. అనూహ్యంగా వాయిదా వేస్తున్నట్లు నవంబర్ 5న విద్యాశాఖ ప్రకటించింది. టెట్ ఫలితాలు వచ్చిన వెంటనే మిగతా..2లో

## కరోనాతో క్యాన్సర్ కతం..

# వైద్యరంగంలో పెను సంచలనం..?



న్యూఢిల్లీ : ఎక్కడో చైనా లో ప్రారంభం అయిన కరోనా ప్రపంచం మొత్తాన్ని కుదిపేసిన విష యం మన అందరికీ తెలిసిం దే . కరోనా వల్ల ఎంతో మంది ప్రాణాలు కోల్పోయా రు . ఎంతో మంది హాస్పిటల్ పాలై లక్ష ల్లో డబ్బు లు ఖర్చు పెట్టి ఆ తర్వాత ఆర్థికం గా ఎన్నో ఇబ్బందుల ను ఎదుర్కొ న్న వారు కూడా అనేక మంది ఉన్నా రు . మిగతా..2లో

# విశాఖలో లా స్టూడెంట్ పై సామూహిక అత్యాచారం



- ఎన్వీపీ లా కాలేజీలో థర్డ్ ఇయర్ చదువుతున్న బాధితురాలు
- సహచర విద్యార్థి వంశీతో స్నేహం చేసిన బాధితురాలు
- వంశీతో పాటు అతని ముగ్గురు స్నేహితులు సామూహిక అత్యాచారం

అమరావతి : ఎన్ని చట్టాలు వచ్చినా, ఎన్ని శిక్షలు పడినా కామాంధుల తీరు మాత్రం మారడం లేదు. దేశ వ్యాప్తంగా అత్యాచార ఘటనలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా విశాఖలో మరో దారుణం చోటుచేసుకుంది. న్యాయ విద్యను అభ్యసిస్తున్న ఓ విద్యార్థినిపై సామూహిక అత్యాచారం జరిగింది.

2లో

## రంగుల కోసం రూ.101 కోట్లు ఖర్చు చేశారు: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



- మండలి సమావేశాలకు హాజరైన పవన్
- సచివాలయాలకు రంగులు వేసేందుకు, తొలగించేందుకు రూ.101 కోట్లు అని వెల్లడి
- హైకోర్టు ఆదేశాలతో పార్టీ రంగులు తొలగించారని వివరణ

# చంద్రబాబుతో అంత ఈజీ కాదు



2లో

- చంద్రబాబు ఇపుడు వచ్చిన ఈ అవకాశాన్ని ప్రజల కోసేమే
- చంద్రబాబు మీద వ్యక్తిగతంగా జనాలకు అయితే ఏ వ్యతిరేకత లేదు
- బాబు పని అయిపోయింది అనుకున్న ప్రతీసారీ ఆయన రివ్వున ఎగిరి నింగిని చూపిస్తారు
- ఏడున్నర పదుల వయసులో బాబు ఏపీకి నాలుగవ సారి సీఎం
- కానీ రాజకీయాలు అంటేనే డైనమిక్ గా ఉంటాయి

అమరా వతి : టీడీపీ అధినేతగా దాదాపు అర్ధ శతాబ్దం రాజకీయాల్లో ఉన్న నాయకుడిగా చంద్రబాబుకు దేశంలోనే ప్రత్యేక గుర్తింపు ఉంది. ఆయన వ్యూహాలు చాలా పదును తేరి ఉంటాయి. బాబు పని అయిపోయింది అనుకున్న ప్రతీసారీ ఆయన రివ్వున ఎగిరి నింగిని చూపిస్తారు. అలా తేలికగా మిగతా..2లో

## వివేకా హత్య కేసులో కీలక పరిణామం... అవినాశ్ రెడ్డికి సుప్రీం నోటీసులు



- అవినాశ్ రెడ్డి బెయిల్ రద్దు చేయాలన్న డాక్టర్ సునీత
- సునీత పిటిషన్ పై నేడు సుప్రీంకోర్టులో విచారణ
- అవినాశ్ రెడ్డిని, చైతన్యరెడ్డిని ప్రతివాదులుగా చేర్చాలన్న సునీత న్యాయవాది
- అంగీకరించిన సీజేఐ బెంచ్

# సబర్మతికి చప్పట్లు.. మూసీకి నిందలా?

- మూసీ నది ప్రక్షాళనను అడుగడుగునా అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం
- ఈ క్రమంలోనే మూసీ నది ప్రక్షాళనను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు
- ఎవరు ఎన్ని కుటిల ప్రయత్నాలు చేసినా తమను అడ్డుకోలేరని, మూసీ నది ప్రక్షాళన చేసి తీరుతాం
- 50 వేల మందిలో ఒక్కరు తగ్గినా క్షమాపణ చెప్పేందుకు తాను సిద్ధం

హైదరాబాద్ : దకేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ గంగాపురం కిషన్‌రెడ్డిపై సీఎం రేవంత్‌రెడ్డి నిప్పులు చెరిగారు. మూసీ నది ప్రక్షాళనను అడుగడుగునా అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడేదో జరిగి పోతోందన్నట్టుగా ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కానీ, గుజరాత్‌లోని సబర్మతీ నదిని కూడా ప్రక్షాళన చేశారని, అప్పట్లో 50 వేల మందిని మిగతా..2లో



సబర్మతిని ప్రక్షాళన చేసినప్పుడు.. మోడీకి చప్పట్లు కొట్టిన కిషన్ రెడ్డి సహా బీజేపీ బృందం..ఇప్పుడు మూసీని ప్రక్షాళన చేస్తుంటే తమపై నిందలు వేస్తున్నారని.. దుమ్మెత్తి పోస్తున్నారని రేవంత్ రెడ్డి దుయ్యబట్టారు. - కిషన్‌రెడ్డి గుజరాత్‌కు గులాముగా మారారు - అని నిప్పులు చెరిగారు.

## రేవంత్.. వరంగల్ వేదికగా క్షమాపణలు చెప్పాలి : ఎక్స్‌లో హరీశ్ రావు డిమాండ్



2లో

- ఏం సాధించారని సంబరాలు జరుపుకుంటున్నారు రేవంత్ రెడ్డి? అని ప్రశ్నించారు.
- ఇదే వరంగల్ వేదికగా ఇచ్చిన రైతు డిక్లరేషన్‌కు ఏడాది అయినా అతీగతీ లేదు
- అన్ని వర్గాల ప్రజలు రోడ్ల మీదకు వచ్చి నిరసనలు తెలియజేసే దుస్థితి

# సీఎం రేవంత్‌కు రెండు 'ఫైర్ టెస్టులు'!



వివరాలు 2లో..

- ప్రతిపక్షాలు చేస్తున్న రాజకీయం ప్రజల్లో విస్తృతంగా చర్చకు వస్తోంది
- ఎస్టీ సామాజిక వర్గాలతో ముడి పడిన వ్యవహారం కావడంతో దీనిపై కాంగ్రెస్ అధిష్టానం కూడా దృష్టి సారించే అవకాశం ఉంది
- ఫార్మా సిటీ వ్యవహా రం సర్కారుకు కంటిపై కునుకు లేకుండా చేస్తోంది
- మూసీ ప్రక్షాళన విషయం మరో రాజకీయ రచ్చగా మారింది
- తెలంగాణకు గొప్ప పేరు తీసుకురావాలని కూడా భావిస్తున్నారు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రెండు అగ్నిపరీక్షలు ఎదురయ్యాయి. తెలంగాణలో కాంగ్రెస్ సారథిగా పాలన ప్రారంభించి మరికొన్ని రోజుల్లో ఏడాది పూర్తి చేసుకుంటున్న రేవంత్ రెడ్డి సర్కారు తలకెత్తుకున్నరెండు ప్రధాన అంశాలు.. పేదలతో ముడి పడి ఉండడం.. వీటిని ప్రతిపక్షాలు తమకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నాలు చేయడంతో ఇప్పుడు రేవంత్‌రెడ్డి ఎలా ముందుకు వెళ్తారు? అనేది ఆసక్తిగా మారింది. ప్రస్తుతం మహారాష్ట్ర ఎన్నికల ప్రచారం ముగిసింది. ఇక, పోలింగ్ ప్రక్రియ మాత్రమే మిగిలి ఉంది. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకు పరిస్థితి ఎలా ఉన్నా.. ఇక, నుంచి ఈ రెండు అంశాల విషయంలో రేవంత్ అడుగులు కీలకంగా మారనున్నాయి. 1) ఫార్మా సిటీ: వికారాబాద్‌లోని లగచర్ల గ్రామీణ ప్రాంతంలో వందల కోట్ల రూపాయల పెట్టుబడులతో పెట్టే ఫార్మా సిటీ వ్యవహారం సర్కారుకు కంటిపై కునుకు లేకుండా చేస్తోంది.



2లో

## మాజీ ఎమ్మెల్యే ఆక్రమణకు పాల్పడ్డారని ఫిర్యాదు వచ్చింది: హైడ్రా కమిషనర్ రంగనాథ్

- అమీన్‌పూర్ పెద్ద చెరువును సందర్శించిన హైడ్రా కమిషనర్
- ఫిర్యాదులపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్న రంగనాథ్
- ముంపు బాధితులకు అండగా ఉంటామని హామీ

హైదరాబాద్ : మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆక్రమణలకు పాల్పడ్డారని తమకు ఫిర్యాదులు వచ్చాయని, అలాగే,

## విజయ్ మాల్యా, నీరవ్ మోదీలను మాకు అప్పగించండి!: బ్రిటన్ ప్రధానితో నరేంద్రమోదీ

2లో




- జీ20 సదస్సులో భాగంగా వివిధ దేశాధినేతలతో మోదీ భేటీ
- బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌తో నరేంద్రమోదీ సమావేశం
- బ్యాంకులకు వేలాది కోట్లు ఎగ్గొట్టిన మాల్యా, నీరవ్ మోదీ

## వేలాది మంది ప్రభుత్వ ఉద్యోగులు ఔట్..
# తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు!

మొదటి పేజి తరువాయి

కాంట్రాక్ట్ విధానంలో పని చేస్తున్న వేలాది మందిని రెగ్యులరైజ్ చేసింది. విద్య, వైద్య శాఖల్లోనే ఎక్కువ మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు రెగ్యులరైజ్ అయ్యారు. దీన్ని వ్యతిరేకిస్తూ పలువురు హైకోర్టును ఆశ్రయించారు. ఈ అంశంపై విచారణ నిర్వహించిన న్యాయస్థానం ప్రభుత్వం జారీ చేసిన జీవో 16ను కొట్టి వేసింది. రెగ్యులరైజ్ అయినవారిని తిరిగి కాంట్రాక్ట్ ఉద్యోగులుగా కొనసాగించవచ్చని కోర్టు ఆదేశాలు ఇచ్చిందని పిటిషనర్లు చెబుతున్నారు. అధికారులు మాత్రం కోర్టు ఆర్డర్ కాపీ వస్తేనే స్పష్టత వస్తుందని అంటున్నారు. దీంతో జీవో నంబర్ 16తో ప్రభుత్వ ఉద్యోగులుగా మారిన వేలాది మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ అంశంపై రేవంత్ సర్కార్ ఎలాంటి వైఖరి తీసుకుంటుందనే అంశం ఉత్కంఠగా మారింది. అప్పీలుకు వెళ్తుందా? లేదా కోర్టు ఆదేశాలను అమలు చేస్తుందా? అన్న అంశంపై ఆయా ఉద్యోగుల్లో టెన్షన్ వ్యక్తం అవుతోంది.

## మరింత ఆలస్యంకానున్న మెగా డీఎస్సీ..
# 6 నెలల తర్వాతే నోటిఫికేషన్?

మొదటి పేజి తరువాయి

మెగా డీఎస్సీ ప్రకటన ఇస్తామని నిరుద్యోగులను ఊరించి చివరి నిమిషంలో వాయిదా వేసి షాకిచ్చింది. ఇక అప్పటి నుంచి రేపు.. మాపు.. అంటూ వాయిదాల పర్వం కొనసాగుతూనే ఉంది. విద్యాశాఖ తీరు చూస్తుంటే ఇప్పట్లో మెగా డీఎస్సీ ప్రకటన వచ్చే అవకాశం లేనట్లు తెలుస్తుంది. అందుకు కారణం ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పు ఇవ్వడమే. అవును.. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ జరిగేవరకూ ఆంధ్రప్రదేశ్‌లో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వచ్చేలా కనిపించడం లేదు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఎస్సీ వర్గీకరణ డీఎస్సీ నుంచే అమలు చేయాలని తాజాగా సర్కార్ నిర్ణయించింది. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ఎలా చేయాలన్న దానిపై పభుత్వం ఇప్పటికే ఏకసభ్య కమిషన్‌ను నియమించింది. దీనిపై 2 నెలల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. ఇక ఈ నివేదిక వచ్చిన తర్వాతే డీఎస్సీ నోటిఫికేషన్ వెలువడనుంది. ఈ మేరకు 2, 3 నెలల్లో నోటిఫికేషన్ జారీ చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. అప్పటి వరకూ అభ్యర్థులు వేచి చూడకుండా డీఎస్సీకి సిద్ధంగా ఉండాలని ప్రభుత్వం సూచించింది. నోటిఫికేషన్ జారీ అయ్యాక భర్తీ ప్రక్రియ వెనువెంటనే పూర్తిచేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. వచ్చే ఏడాది ఇవ్వనున్న వేసవి సెలవుల అనంతరం 2025-26 విద్యా సంవత్సరంలో బడులు ప్రారంభమయ్యే సమయానికి కొత్త టీచర్లు బడుల్లో ఉండడమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తుంది. మరోవైపు డీఎస్సీ నోటిఫికేషన్ 2, 3 నెలలపాటు వాయిదా వేసినప్పటికీ అనుకున్న సమయానికి టీచర్ల భర్తీ ప్రక్రియ పూర్తవుతుందా.. లేదా.. అనేదానిపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. వర్గీకరణ ప్రక్రియ పూర్తయితేన వెంటనే ఆ మేరకు ఆర్‌వోఆర్‌లో మార్పులు చేసి, వెనువెంటనే డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తుంది. ఒకవేళ వర్గీకరణకు 6 నెలల సమయం తీసుకుంటే అప్పుడు ఏం చేయాలి? అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఆరు నెలల తర్వాతే డీఎస్సీ ప్రక్రియ ప్రారంభిస్తే విద్యా సంవత్సరం మధ్యలో కొత్త టీచర్లు వచ్చే పరిస్థితి నెలకొంది. అయితే విద్యాశాఖ మాత్రం విద్యా సంవత్సరం ప్రారంభం నాటికే భర్తీ ప్రక్రియ పూర్తవుతుందని గట్టిగా చెబుతోంది. దీంతో.. అసలేం జరుగుతుందో తెలియక అభ్యర్థులు గందరగోళ పడుతున్నారు.

## కరోనాతో క్యాన్సర్ కతం..వైద్యరంగంలో పెను సంచలనం..?

మొదటి పేజి తరువాయి

ఇక కొన్ని దేశాల కి కోరిన వల్ల కోలుకోవడాని కి చాలా కాలం పట్టిం ది . ఇక ఇంత లా ప్రపంచాన్ని కుదిపేసిన కరోనా వల్ల ఓ మంచి జరిగినట్లు తెలుస్తోంది . అసలు విషయం లోకి వెళితే ... కరోనా వైరస్క్యాన్సర్ కణాలపై దాడి చేయగలదు అని , అది మాత్రమే కాకుండా క్యాన్సర్ కణాలపై దాడి చేయడానికి రోగ నిరోధక వ్యవస్థను ప్రేరేపించడానికి ఉపయోగ పడబోతున్నట్లు తెలుస్తోంది. కరోనా వైరస్ %=చీూ% కనతులను ప్రభావవంతంగా ఉపయోగించుకొని కరుణా కనాలను పూర్తిగా నాశనం చేసే దిశగా పరిశోధకులు పరిశీలనలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ఆ పరిశోధన కనుక సక్సెస్ అయినట్లయితే కరోనా ద్వారా క్యాన్సర్ ను పూర్తిగా కతం చేయవచ్చు అని తెలుస్తోంది. ఇదే కానీ జరిగితే ఇది వైద్య రంగంలో పెను సంచలనంగా మారే అవకాశాలు ఉన్నాయి. అలాగే ఎంతో మంది క్యాన్సర్ బాధితులను ఎంతో సురక్షవంతంగా బయట పడేయవచ్చు అని తెలుస్తుంది. ఏదేమైనా కూడా కరోనా వల్ల క్యాన్సర్ కతం అయ్యే అవకాశాలు ఉన్నాయి , దానికి సంబంధించిన పరిశోధనలను అనేక మంది పరిశోధకులు చేస్తున్నారు అని వార్తలు వాస్తు ఉండడంతో ఇది కచ్చితంగా సక్సెస్ కావాలి అని భావిస్తున్న వారి సంఖ్య కూడా రోజు రోజుకు పెరుగుతున్నట్లు తెలుస్తోంది.

# రంగుల కోసం రూ.101 కోట్లు ఖర్చు చేశారు: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

అమరావతి : డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేడు శాసనమండలి సమావేశాలకు హాజరయ్యారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో గ్రామ సచివాలయాలకు రంగుల అంశంపై మండలిలో ఆయన సమాధానమిచ్చారు. గతంలో సచివాలయాలకు రంగులు వేసేందుకు, వేసిన రంగులు తొలగించేందుకు రూ.101.81 కోట్లు ఖర్చు చేశారని వెల్లడించారు. రంగులు వేసేందుకు రూ.49.8 కోట్లు... రంగులు తొలగించేందుకు 52.73 కోట్లు ఖర్చు చేసినట్టు వివరించారు. ఇతర కార్యాలయాలకు కూడా రంగులు వేశారని, ఆ ఖర్చును సంబంధిత శాఖలు తెలియజేస్తాయని పవన్ తెలిపారు. హైకోర్టు ఆదేశాలతో పార్టీ రంగులు తొలగించి నిర్దేశిత రంగులు వేయడం జరిగిందని పేర్కొన్నారు.

కామన్ డంపింగ్ యార్డుల ఏర్పాటుకు చర్యలు :- గ్రామాల్లో డంపింగ్ యార్డులపైనా శాసనమండలిలో చర్చ జరిగింది. సభ్యులు అడిగిన ప్రశ్నలకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జవాబిచ్చారు. గ్రామాల్లో చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల నిర్వహణకు నిధులు ఇచ్చామని వెల్లడించారు. 15వ ఆర్థిక సంఘం నిధులను సంపద సృష్టి కేంద్రాలకు కేటాయించామని తెలిపారు. చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించేలా ఆదేశాలు ఇచ్చామని వివరించారు. గ్రామాలు స్వచ్ఛంగా, పరిశుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యత అని స్పష్టం చేశారు. డంపింగ్ యార్డు కోసం గ్రామాల్లో స్థల సేకరణ కష్టంగా ఉందని, డంపింగ్ యార్డుల సమస్యను కచ్చితంగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు. 10 నుంచి 12 గ్రామాలకు కలిపి కామన్ గా డంపింగ్ యార్డు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్టు పవన్ కల్యాణ్ వెల్లడించారు.

## విశాఖలో లా స్టూడెంట్ పై సామూహిక అత్యాచారం

మొదటి పేజి తరువాయి

వివరాల్లోకి వెళితే... పోలీసులు చెపుతున్న వివరాల ప్రకారం బాధితురాలు మధురవాడలోని ఎన్వీపీ లా కాలేజీలో థర్డ్ ఇయర్ చదువుతోంది. తన సహచర విద్యార్థి అయిన వంశీతో ఆమె స్నేహం చేసింది. తాను పెళ్లి చేసుకుంటానని ఆమెను నమ్మించిన వంశీ... గత ఆగస్ట్ 10న కంబాలకొండకు తీసుకెళ్లాడు. అక్కడ ఆమెపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఆ తర్వాత అదే నెల 13న డాబా గార్డెన్స్ లోని తన స్నేహితుడు ఆనంద్ ఇంటికి తీసుకెళ్లి మరోసారి అత్యాచారం చేశాడు. ఆ తర్వాత వంశీ స్నేహితులు ఆనంద్, రాజేశ్, జగదీశ్ కూడా ఆమెపై అత్యాచారం చేశారు. ఆ దృశ్యాలను తమ ఫోన్లలో చిత్రీకరించారు. ఆ తర్వాత ఆమెను బెదరిస్తూ పలుమార్లు అత్యాచారం చేశారు. రెండు నెలల తర్వాత ఆనంద్, రాజేశ్, జగదీశ్ బాధితురాలికి ఫోన్ చేసి తమ వద్దకు రావాలని, లేకపోతే వీడియోలు బయటపెడతామని బెదిరించారు. ఈ విషయాన్ని ఆమె వంశీ దృష్టికి తీసుకెళ్లింది. వంశీ కూడా వారి కోరిక తీర్చాలని ఆమెను వేధించాడు. రోజురోజుకూ ఆమెకు వేధింపులు ఎక్కువయ్యాయి. దీంతో నిన్న ఆమె ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకునేందుకు యత్నించింది. ఇది గమనించిన బాధితురాలి తండ్రి ఆమెను అడ్డుకుని... ఏం జరిగిందని నిలదీశారు. దీంతో, అసలు విషయం బయటపడింది. ఆయన వెంటనే విశాఖ టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు నలుగురినీ అరెస్ట్ చేసి, రిమాండ్ కు తరలించారు.

## మాజీ ఎమ్మెల్యే ఆక్రమణకు పాల్పడ్డారని ఫిర్యాదు వచ్చింది: హైడ్రా కమిషనర్ రంగనాథ్

మొదటి పేజి తరువాయి

పార్కులు, రోడ్లు కబ్జాకు గురైనట్లు కూడా కొంతమంది ఫిర్యాదు చేశారని, విచారణ చేసి నిజమని తేలితే హైడ్రా తప్పకుండా చర్యలు తీసుకుంటుందని కమిషనర్ ఏవీ రంగనాథ్ వెల్లడించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ అమీన్‌పూర్ పెద్ద చెరువును సందర్శించారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు ఆయన ఈ చెరువును సందర్శించారు. వెంకటరమణ కాలనీ, శంభునికుంట, అమీన్‌పూర్ పెద్ద చెరువు, హెచ్‌ఎంటీ స్వర్ణపురి కాలనీ, పద్మారావు నగర్ సరిహద్దు ప్రాంతాల్లో పర్యటించారు. స్థానికులతో మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... పెద్ద చెరువు ముంపు బాధితులకు హైడ్రా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అమీన్‌పూర్ పెద్ద చెరువుకు సంబంధించి అనేక ఫిర్యాదులు వచ్చినట్లు చెప్పారు. అలుగులు, తూములు మూసేయడంతో ఎఫ్‌టీఎల్ పెరిగినట్లు స్థానికులు ఫిర్యాదు చేశారని తెలిపారు. దీనిని ప్రత్యేక టెక్నికల్ బృందంతో సర్వే చేయిస్తామన్నారు. సర్వే నివేదిక ఆధారంగా ప్రభుత్వంతో చర్చించి మూడు నెలల్లో ఫలితాలతో వస్తామని హామీ ఇచ్చారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని మరికొన్ని ప్రాంతాలు ఆక్రమణకు గురైనట్లు తమకు సమాచారం అందిందన్నారు. అన్నింటి పైనా పూర్తిస్థాయి విచారణ జరిపిస్తామన్నారు. ఈ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ భూమి ఎక్కువగా ఉందని, అందుకే కబ్జాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. తాము చెరువుల పునరుద్ధరణను ప్రధాన అజెండాగా పెట్టుకున్నామని, అయితే ఆక్రణకు గురైన రోడ్లను కూడా పునరుద్ధరిస్తామన్నారు. అధికారులు తప్పు చేసినట్లు తేలినా చర్యలు ఉంటాయని తేల్చి చెప్పారు.

స్థానికుల ఫిర్యాదుపై స్పందించిన కమిషనర్ :-తమ భూములు కబ్జాకు గురవుతున్నాయని స్థానికులు హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. చెరువులోని నీరు తూముల ద్వారా కిందకు వదలడంతో ఎగువన ఉన్న తమ నివాసాలు మునిగిపోయినట్లు హైడ్రా కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లారు. ఈ అంశంపై నిపుణుల కమిటీని వేసి నివేదికను తెప్పించుకుంటానని హైడ్రా కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తానన్నారు. ప్రభుత్వం ఆదేశాల ప్రకారం చర్యలు ఉంటాయన్నారు.

# చంద్రబాబుతో అంత ఈజీ కాదు

మొదటి పేజి తరువాయి



చూసిన వారే ఆశ్చర్యపోయే విధంగా అద్భుతాలు సృష్టిస్తారు. / చంద్రబాబు మీద ఎన్నో విమర్శలు ఉండవచ్చు. కానీ ఆయనలో అంతకు మించి ఎన్నో అనుకూల అంశాలు ఉన్నాయి. ఆయనకు పట్టుదల చాలా ఎక్కువ. ఆయన ఒకసారి ఒక విషయం మీద ఫోకస్ పెడితే అంత తేలికగా వదిలిపెట్టరు. ఇక బాబుకు లేనిది భేషజం. ఆయన ట్రూ పొలిటీషియన్. ఎప్పటికి ఏది అవసరమో దానిని ఆయన అందుకుని ముందుకు సాగుతారు. దీనిని కొంతమంది అవకాశ వాదం అంటారు. కానీ రాజకీయాలు అంటేనే డైనమిక్ గా ఉంటాయి. నిన్నటిది నేడు ఉండదు, అలాంటపుడు కాలానికి తగిన విధంగా బాబు ముందుకు సాగితే తప్పేంటి అన్న వారూ ఉన్నారు చంద్రబాబు చూసేది లక్ష్యాన్ని దాని వెనక విజయాన్ని. మిగిలిన విషయాలను ఆయన పట్టించుకోరు. ఇదిలా ఉంటే ఏడున్నర పదుల వయసులో బాబు ఏపీకి నాలుగవ సారి సీఎం గా ఉన్నారు. బాబు మీద ఇపుడు జనాలకు ఉన్న భావన ఏంటి అంటే ఆయన మీద ఎంతో గౌరవం. ఆయన సీనియర్ మోస్ట్ సిటిజన్ గా ఉన్నారు. ఎన్నో చూశారు. ఎంతో అనుభవం గడించారు. ఆయన జీవితంలో ఎత్తులు చూసిన తరువాత లోతులు చూసిన తరువాత అంతా నేర్చుకున్నాక ఇక ఆయన కోరుకునేది జన సంక్షేమమే కదా అని అందరూ భావిస్తారు. చంద్రబాబు ఇపుడు వచ్చిన

ఈ అవకాశాన్ని ప్రజల కోసేమే పూర్తిగా వినియోగిస్తారు అని కూడా అంతా నమ్ముతున్నారు చంద్రబాబు మీద వ్యక్తిగతంగా జనాలకు అయితే ఏ వ్యతిరేకత లేదు, ఆయన ఇమేజ్ కూడా ఎన్నడూ లేనంతగా అగ్ర స్థానంలో ఉంది. బాబు విజన్ అంటే చాలా మంది అడ్మైర్ గా ఫీల్ అవుతారు. ఏపీని గతిని మార్చేది ఆయనే అని విశ్వసిస్తారు. ఇక చూస్తే బాబు టీడీపీని కూడా పటిష్టంగా ఉంచారు. అదే టైంలో పార్టీ కూడా ఎన్నడూ లేని విధంగా బలంగా ఉంది. పైపెచ్చు కూటమి కట్టారు. జనసేన టీడీపీకి అండగా ఉంది. ఈ క్రమంలో టీడీపీ అభివృద్ధి సంక్షేమం రెండింటినీ బాలెన్స్ చేసుకుని వెళ్ళాలని చూస్తోంది. గతంలో చేసిన తప్పులు చేయకుండా జాగ్రత్త పడుతోంది. మరి టీడీపీని ఓడించడం అంటే వైసీపీకి ఉన్న అతి పెద్ద టాస్క్ అనే చెప్పాలి. టీడీపీ కూటమి పట్ల వ్యతిరేకత వస్తుందని అదే తమను గెలిపిస్తుందని వైసీపీ అధినాయకత్వం భావిస్తే మాత్రం అంతకంటే పొరపాటు వేరొకటి ఉండదనే అంటున్నారు. వైసీపీ అధినేత జగన్ చంద్రబాబుని లైట్ తీసుకుంటున్నారా అన్నది కూడా ఈ రోజుకీ చర్చగానే ఉంది. చంద్రబాబుని పట్టించుకోనవసరం లేదు 175 సీట్లూ మనవే అని అధికారంలో ఉన్నపుడు ధీమా పడుతూ వచ్చారు. కానీ అది తప్పు అని ఫలితాలు నిరూపించాయి. ఇపుడు విపక్షంలో ఉన్నా కూడా బాబుని మళ్ళీ జనాలు ఎన్నుకోరు అన్న భ్రమలలో ఉంటే కనుక వైసీపీ దెబ్బ తింటుంది అని అంటున్నారు. ఒక వైపు ఏపీలో కూటమి దూకుడుగా సాగుతూంటే వైసీపీ అధినాయకత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తోంది అని అంటున్నారు. సూపర్ సిక్స్ హామీలలో రెండు కూటమి నెరవేర్చింది. మిగిలినవి ఉన్నాయి. వాటిని కూడా నెరవేర్చాలని డిమాండ్ చేయాల్సిన వైసీపీ నిమ్మళంగా ఉండిపోతోంది అని అంటున్నారు. అయిదు నెలల కూటమి పాలన మీద జనంలోకి వెళ్ళి తన అభిప్రాయాలను చెప్పాల్సిన అవసరం కూటమిని వ్యతిరేకంగా ప్రజాభిప్రాయన్ని కూడగట్టాల్సిన అవసరం లేదా అని అంటున్నారు. జగన్ కి ఇంకా చంద్రబాబు రాజకీయం అర్థం కాకపోతే మాత్రం భారీ మూల్యమే చెల్లించుకోవాల్సి వస్తుందని అంటున్నారు. ఏది ఏమైనా చంద్రబాబుతో రాజకీయం అంత ఈజీ కాదు అన్నది విశ్లేషకుల మాట. మరి వైసీపీ పెద్దలలో ధీమా చూస్తూంటే దాని వెనక ధీమా ఏంటన్నది అర్థం కావడమే లేదు అంటున్నరు

## సబర్మతికి చప్పట్లు.. మూసీకి నిందలా?

మొదటి పేజి తరువాయి

అక్కడ నుంచి తరలించిన విషయాన్ని కిషన్ రెడ్డి మరిచిపోయినట్టుగా ఉన్నారని వ్యాఖ్యానించారు. సబర్మతిని ప్రక్షాళన చేసినప్పుడు.. మోడీకి చప్పట్లు కొట్టిన కిషన్ రెడ్డి సహా బీజేపీ బృందం..ఇప్పుడు మూసీని ప్రక్షాళన చేస్తుంటే తమపై నిందలు వేస్తున్నారని.. దుమ్మెత్తి పోస్తున్నారని రేవంత్ రెడ్డి దుయ్యబట్టారు. %--%కిషన్‌రెడ్డి గుజరాత్‌కు గులాముగా మారారు%--% అని నిప్పులు చెరిగారు. సొంత రాష్ట్రం తెలంగాణలో మూసీని ప్రక్షాళన చేస్తుంటే కళ్లలో నిప్పులు పోసుకు ంటున్నారని వ్యాఖ్యానించారు. పొరుగింటిపుల్ల కూర రుచి అన్నట్టుగా గంగా నది, సమర్మతీ నదులను ప్రక్షాళన చేస్తే చప్పట్లు కొట్టిన వారు..ఇప్పుడు మూసీ నదిని ప్రక్షాళన చేస్తుంటే ఓర్వలేక పోతున్నారని అన్నారు. ఈ క్రమంలోనే మూసీ నది ప్రక్షాళనను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. అయితే.. ఎవరు ఎన్ని కుటిల ప్రయత్నాలు చేసినా తమను అడ్డుకోలేరని, మూసీ నది ప్రక్షాళన చేసి తీరుతామని ఆయన చెప్పారు. అలా చేయలేదంటే క్షమాపణకు రెడీ! తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఇంకా ఏడాది కూడా కాలేదన్న సీఎం రేవంత్‌రెడ్డి.. ఈ కొద్ది కాలంలోనే 50 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. ఈ విషయాన్ని బీజేపీ నేతలకు గణాంకా లతో సహా చూపిస్తామన్నారు. 50 వేల మందిలో ఒక్కరు తగ్గినా క్షమాపణ చెప్పేందుకు తాను సిద్ధంగా ఉన్నానని.. తాము అసలు ఉద్యోగాలే ఇవ్వలేదని ప్రచారం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ఈ తప్పుడు ప్రచారాన్ని ఇప్పటికైనా ఆపాలని సీఎం రేవంత్ రెడ్డి హితవు పలికారు.

## వివేకా హత్య కేసులో కీలక పరిణామం... అవినాశ్ రెడ్డికి సుప్రీం నోటీసులు

అమరావతి : వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసుకు సంబంధించి నేడు కీలక పరిణామం చోటుచేసుకుంది. వైసీపీ ఎంపీ అవినాశ్ రెడ్డికి సుప్రీం కోర్టు నోటీసులు ఇచ్చింది. అవినాశ్ రెడ్డి బెయిల్ రద్దు చేయాలంటూ వివేకా కుమార్తె డాక్టర్ సునీతారెడ్డి దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా ధర్మాసనం నేడు విచారణ చేపట్టింది.

సునీత తరపున ప్రముఖ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. వివేకా హత్యకు సంబంధించి మొదటి నుంచి జరిగిన పరిణామాలను లూథ్రా సీజేఐ బెంచ్ దృష్టికి తీసుకెళ్లారు. అవినాశ్ రెడ్డి ఈ కేసులో ఎనిమిదో నిందితుడిగా ఉన్నారని, ఈ కేసుకు సంబంధించి అతడు కీలకమైన వ్యక్తి అని వెల్లడించారు. అంతేకాకుండా, ఈ కేసులో అప్రూవర్ గా మారిన వ్యక్తిని (దస్తగిరి)... శివశంకర్ రెడ్డి కుమారుడు డాక్టర్ చైతన్యరెడ్డి జైలుకు వెళ్లి బెదిరించారని సిద్ధార్థ లూథ్రా సీజేఐ బెంచ్ కు తెలియజేశారు. ఒక ప్రైవేటు డాక్టర్ గా ఉన్న వ్యక్తి జైలులోకి వెళ్లి సాక్షులను బెదిరించే ప్రయత్నం చేశారని వివరించారు.

చైతన్యరెడ్డి రెగ్యులర్ గా జైలుకు వెళ్లి ఖైదీలకు ఆరోగ్య పరీక్షలు చేస్తుంటారా? అని జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రశ్నించగా... చైతన్యరెడ్డి రెగ్యులర్ గా జైలుకు వెళ్లే డాక్టర్ కాదని, నిబంధనలకు విరుద్ధంగా జైలులోకి వెళ్లారని లూథ్రా బదులిచ్చారు.

ఈ నేపథ్యంలో అవినాశ్ రెడ్డి, చైతన్యరెడ్డిలను ప్రతివాదులుగా చేర్చాలని న్యాయస్థానానికి విజ్ఞప్తి చేశారు. వాదనలు విన్న సుప్రీంకోర్టు ధర్మాసనం అవినాశ్ రెడ్డి, చైతన్యరెడ్డిలను ప్రతివాదులుగా చేర్చేందుకు అంగీకరించింది. ఈ క్రమంలో వారిద్దరికీ నోటీసులు జారీ చేసింది. అనంతరం, ఈ కేసు తదుపరి విచారణను వచ్చే ఏడాది మార్చి మొదటి వారానికి వాయిదా వేసింది.

# సీఎం రేవంత్‌కు రెండు 'ఫైర్ టెస్టులు'!

మొదటి పేజి తరువాయి



స్థానికుల నుంచి భూములు సేకరించాల్సి ఉంది. ఈ క్రమంలో జరిగిన కలెక్టర్ పై దాడి ఒకవైపు రాజకీయ రచ్చ, చర్చగా మారగా మరోవైపు ఈ కేసులో దళితులను అరెస్టుచేసి జైల్లో పెట్టడం.. లాఠీ చార్జి చేయడం వంటివి జాతీయస్థాయిలో చర్చకు వచ్చాయి. ఎస్టీ కమిషన్ కూడా.. ఈ విషయంపై దృష్టి పెట్టింది. క్షేత్రస్థాయి విచార ణకు రానుంది. ఇంకోవైపు.. బీఆర్ ఎస్ నాయకులు దీనిని తమకు అవకాశంగా అందిపుచ్చుకున్నారు. దీంతో ఈ ఫార్మా సిటీ వ్యవహారాన్ని కాదనలేని.. ఔననలేని పరిస్థితి ఏర్పడింది. పైగా పేదల కుటుంబాలతోపాటు.. ఎస్టీ సామాజిక వర్గాలతో ముడి పడిన వ్యవహారం కావడంతో దీనిపై కాంగ్రెస్ అధిష్టానం కూడా దృష్టి సారించే అవకాశం ఉంది. ఈ క్రమంలో పారిశ్రామికంగా వేసే అడుగులు.. సీఎం రేవంత్ తీసుకునే నిర్ణయం వంటివి ఇప్పుడు రాజకీయంగా ఎలాంటి మలుపులు తిప్పుతుందో చూడాలి. ఈ వ్యవహారాన్ని బట్టే భవిష్యత్తులో పరిశ్రమలు వచ్చేందుకు వీలుంది. 2) మూసీ ప్రక్షాళన: మూసీ ప్రక్షాళన విషయం మరో రాజకీయ రచ్చగా మారింది. మూసీ ప్రక్షాళన చేయడం ద్వారా హైదరాబాదీ ల మనసు దోచుకోవడంతోపాటు రాష్ట్ర ఆదాయాన్ని కూడా గణనీయంగా పెంచుకోవాలన్నది కాంగ్రెస్ ప్రభుత్వ ఆలోచన. మరోవై పు.. వందల ఏళ్ల నుంచి కూడా పట్టించుకోకుండా ఉన్న గణనీయమైన ఈ ప్రాజెక్టును మెరుగు పరచడం ద్వారా తెలంగాణకు గొప్ప పేరు తీసుకురావాలని కూడా భావిస్తున్నారు. అయితే.. దీనికి రాజకీయ గ్రహణాలు ముసురుకున్నాయి. మూసీ ప్రక్షాళనకు.. పేదల ఇళ్లకు లింకు పెట్టి.. ప్రతిపక్షాలు చేస్తున్న రాజకీయం ప్రజల్లో విస్తృతంగా చర్చకు వస్తోంది. ఒకరిద్దరు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూడా ఈ వ్యవహారంలో చేస్తున్న వ్యాఖ్యలు సైతం సర్కారుకు తలనొప్పిగా మారింది. మరోవైపు మూసీని ప్రక్షాళన చేసే తీరుతామని రేవంత్ చెబుతున్నా.. దీనికి సంబంధించి అనేక చిక్కుముళ్లను ఆయన ఎలా ఛేదిస్తారన్నది చూడాలి. ఎలా చూసుకున్నా.. ఈ రెండు సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ చతురతకు, పాలనకు కూడా అగ్నిపరీక్షలుగా మారాయన్నది రాజకీయ వర్గాల్లో జరుగుతున్న చర్చ.

## విజయ్ మాల్యా, నీరవ్ మోదీలను మాకు అప్పగించండి!: బ్రిటన్ ప్రధానితో నరేంద్రమోదీ




న్యూఢిల్లీ : ఆర్థిక నేరగాళ్లు విజయ్ మాల్యా, నీరవ్ మోదీని భారత్‌కు అప్పగించాలని ప్రధాని నరేంద్రమోదీ బ్రిటన్ ప్రధాని కీర్ స్మార్టర్‌ను కోరారు. బ్రెజిల్ వేదికగా జరుగుతున్న జీ20 సదస్సులో భాగంగా వివిధ దేశాధినేతలతో నరేంద్రమోదీ భేటీ అవుతున్నారు. బ్రిటన్ ప్రధానితోనూ ఆయన సమావేశమయ్యారు. విజయ్ మాల్యా భారత్‌లో రూ.9 వేల కోట్ల మేర బ్యాంకులకు ఎగవేసి, 2016లో లండన్ పారిపోయాడు. నీరవ్ మోదీ పంజాబ్ నేషనల్ బ్యాంకును మోసగించినట్లు 2018లో వెలుగు చూసింది. అతను కూడా బ్రిటన్‌లోనే తలదాచుకుంటున్నాడు. నీరవ్ మోదీ తమ దేశంలోనే నివసిస్తున్నాడని 2018 డిసెంబర్‌లో బ్రిటన్ ప్రకటించింది. వీరిద్దరిని తమకు అప్పగించాలని భారత్ ఎప్పటికప్పుడు బ్రిటన్‌ను కోరుతోంది. నీరవ్‌ను భారత్‌కు అప్పగించేందుకు బ్రిటన్ ప్రభుత్వం ఐదేళ్ల క్రితం ఆమోదం తెలిపింది. తనను భారత్‌కు అప్పగించే అంశాన్ని ఆయన బ్రిటన్ కోర్టులో సవాల్ చేశారు. ఈ పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. ఆర్థిక నేరగాళ్లను అప్పగించే అంశంపై బ్రిటన్ సానుకూల ధోరణితోనే ఉన్నప్పటికీ... న్యాయపరమైన అంశాల వల్ల ఈ ప్రక్రియ క్లిష్టంగా మారుతోంది. కాగా, నేరపూరిత ఆరోపణలు ఎదుర్కొని తమ దేశంలో ఉంటున్న వారు భారత్‌లోనే విచారణను ఎదుర్కోవాలని తాము కోరుకుంటున్నామని బ్రిటన్ మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్ అన్నారు. మరోవైపు, మాల్యా, నీరవ్‌లతో పాటు పన్ను ఎగవేత, మనీ లాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న మిడిల్‌మ్యాన్ సంజయ్ భండారిని కూడా రప్పించేందుకు భారత్ ప్రయత్నాలు చేస్తోంది.

## రేవంత్.. వరంగల్ వేదికగా క్షమాపణలు చెప్పాలి : ఎక్స్‌లో హరీశ్ రావు డిమాండ్



హైదరాబాద్ : : విజయోత్సవాలు కాదు, అపజయోత్సవాలు జరపండని మాజీ మంత్రి హరీశ్ రావు రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఎక్స్ వేదికగా రేవంత్ సర్కార్‌పై తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ అన్ని వర్గాలను సక్సెస్ ఫుల్‌గా మోసం చేసిందని, వరంగల్ వేదికగా అన్ని వర్గాల ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వరంగల్ డిక్లరేషన్, మహిళలకు ఇచ్చిన హామీలు ఇప్పటికైనా అమలు చేయాలని కోరారు. పది నెలల్లో రాష్ట్రాన్ని పదేళ్లు వెనక్కి తీసుకువెళ్లారని విమర్శించారు. 'ఎవరనుకున్నారు, ఇట్లవునని ఎవరనుకున్నారు' ప్రజాకవి కాళోజీ చెప్పినట్లు కాంగ్రెస్ చేతిలో ప్రజలు దగా పడ్డారని ఆరోపించారు. రైతులు దారుణంగా మోసపోయారని పేర్కొన్నారు. ఆ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు, అపజయాలను కప్పిపుచ్చుకునేందుకు వరంగల్ వేదికగా విజయోత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఏం సాధించారని సంబరాలు జరుపుకుంటున్నారు రేవంత్ రెడ్డి? అని ప్రశ్నించారు. ఇదే వరంగల్ వేదికగా ఇచ్చిన రైతు డిక్లరేషన్‌కు ఏడాది అయినా అతీగతీ లేదన్నారు. కేసీఆర్ పాలనలో అద్భుతంగా పురోగమించిన తెలంగాణ, నేడు తిరోగమనం బాట పట్టిందన్నారు. అన్ని వర్గాల ప్రజలు రోడ్ల మీదకు వచ్చి నిరసనలు తెలియజేసే దుస్థితి ఏర్పడిందన్నారు. వద్దురో నాయనా కాంగ్రెస్ పాలన అంటూ పాటలు పాడుకుంటున్న పరిస్థితి వచ్చిందన్నారు.

# గ్రామ పాలన పై విద్యార్థులకు అవగాహన




రేపల్లె నవంబర్ 19 జనం రిపోర్టర్ : విద్యార్థులు గ్రామ పంచాయతీల పాలనపై అవగాహన కలిగి ఉండాలని మోర్లవారిపాలెం గ్రామ సర్పంచ్ యార్లగడ్డ లక్ష్మీ సోమశేఖర్ అన్నారు. పట్టణంలోని మౌంట్ ఫోర్ట్ పాఠశాల విద్యార్థులు మంగళవారం మోర్లవారిపాలెం పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సర్పంచ్ లక్ష్మీ సోమశేఖర్ ముచ్చటించారు. గ్రామ పాలనకు సంబంధించిన వివిధ అంశాలపై విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీ పాలనకు సంబంధించి ఎన్నికలు ఎలా జరుగుతాయి, పంచాయతీల అభివృద్ధికి నిధులు ఎక్కడి నుంచి వస్తాయి, ఎలా ఉపయోగించాలి అనే అంశాలను విద్యార్థులతో చర్చించారు. మంజూరైన నిధులను సక్రమంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఎలా కేటాయించాలి అనే అంశాలను వివరించారు. మోర్లవారిపాలెం పంచాయతీలో ఉన్న గ్రామాలు, జనాభా స్త్రీ, పురుషుల నిష్పత్తి, గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుతున్న విద్య, వైద్య సదుపాయాలు, తాగునీటి సరఫరా, రోడ్లు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో ఉన్న ప్రజల ప్రధాన ఆదాయ వనరు వ్యవసాయం, పశుపోషణ పై ఆధారపడి జీవిస్తారని విద్యార్థులకు తెలిపారు. పంచాయతీల ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు అందిస్తున్న సేవలను, ప్రజల జీవన స్థితిగతులు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, తీసుకుంటున్న చర్యలను విద్యార్థులకు వివరించారు. ప్రతి విద్యార్థి భవిష్యత్తులో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకుని తమ గ్రామాల అభివృద్ధికి తోడ్పాటునందించి గ్రామ పాలనలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో మౌంట్ ఫోర్ట్ పాఠశాల ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# వైభవంగా లక్ష రుద్రాక్ష మహోత్సవం



రేపల్లె నవంబర్ 19 జనం రిపోర్టర్: మండలంలోని బేతపూడి గ్రామంలో వేంచేసియున్న శ్రీ భ్రమరాంబ సమేత చెన్నమల్లేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం లక్ష రుద్రాక్ష మహోత్సవం వైభవంగా నిర్వహించారు. రెవిన్యూ శాఖ మంత్రి సోదరులు శివప్రసాద్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఆలయంలో లక్ష రుద్రాక్ష మహోత్సవం నిర్వహించటం అభినందనీయం అన్నారు. లోక కళ్యాణం కొరకు భక్తుల సకల దోష నివారణార్థం, సంపూర్ణ ఆరోగ్య ప్రాప్తికొరకు గ్రామాభివృద్ధిని కాంక్షిస్తూ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎండోమెంట్ డిపార్ట్మెంట్ ఈవో అప్పలాచార్యులు, అర్చకులు శ్రీనివాస శర్మ, శివప్రసాద్ భక్తులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

**సైబర్ క్రైమ్ బాధితులు అయితే వెంటనే 1930కి ఫోన్ చెయ్యండి**

**విద్యార్థిని, విద్యార్థులు సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలి**

**హనుమాంతునిపాడు ఎస్ఐ కే. మాధవరావు**



(హనుమంతునిపాడు నవంబర్ 19 జనంరి పోర్టర్ ): ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కనిగిరి సీఐ షేక్ ఖాజావలి ఆధ్వర్యంలో మండలంలోని సీతారామపురం ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల నందు విద్యార్థులకు స్థానిక పోలీసులు మంగళవారం సమావేశం నిర్వహించారు.ప్రస్తుత రోజుల్లో ప్రధానంగా జరుగుతున్న సైబర్ నేరలలో భాగంగా వివిధ అంశాల గురించి వారికీ ఎస్ఐ కే మాధవరావు అవగాహనకలిపించారు. ఎక్కువుగా ఫోన్ వాడటం వలన వివిధ కోణాలలో సైబర్ నేరగాళ్ళు ఫోన్ చేసి మీనుండి సమాచారం తీసుకోని తరువాత మోసం చెయ్యడం జరుగుతుందని వాటివలన మనం మోసపోకుండ ఉండాలంటే విద్యార్థిని, విద్యార్థులు సాధ్యమైనంత వరకు సెల్ ఫోన్ కు దూరంగా ఉండలని సూచించారు. ఒక వేల పొరపాటున సైబర్ నేరగాళ్లఉచ్చులో పడితే వెంటనే 1930 కి వెంటనే ఫోన్ చెయ్యాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# స్వామివారికి అష్టోత్తర కలశాభిషేకం.



పొన్నూరు /నవంబర్ 19(జనం రిపోర్టర్): గుంటూరు జిల్లా పొన్నూరు శివారు జి బి సి రోడ్డు వద్ద వేంచేసి ఉన్న వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం వద్ద మంగళవారం సంకటహర చతుర్థి సందర్భంగా విశేష అష్టోత్తర కలిశాభిషేకం 108 కలశములతో శ్రీ సహస్ర లింగేశ్వర స్వామి వారి దేవస్థానం , శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం నుంచి శ్రీ సిద్ధి బుద్ధి సమేత శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం జి బి సి రోడ్డు వరకు కలిశాల ఊరేగింపు మేళతాళాల మధ్య ఎంతో అంగరంగ వైభవంగా జరిగింది. అనంత స్వామివారికి కలిశాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమాలను ఆలయ కమిటీ పర్యవేక్షించారు.

# చెడు అలవాట్లకు దూరంగా ఉండి దేశభక్తి కలిగి ఉండాలి సీఐ




రేపల్లె **/నవంబర్ 19(జనం రిపోర్టర్):** మ బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డుడి అదేశముల మేరకు రేపల్లె డీఎస్పీ ఏ.శ్రీనివాసరావు పర్యవేక్షణలో రేపల్లె పోలీసు స్టేషన్ సీఐ ఎ మల్లిఖార్జునరావు మంగళవారం పేటేరు గ్రామము లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు వెళ్లి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. సీఐ మాట్లాడుతూ విద్యార్థులు తాము చేస్తున్న పనులు, ఆలోచించే ఆలోచనా విధానం లో చెడు మంచి అనునవి ఏమిటో గ్రహించి మెలుకువ ఉండాలని సూచించారు. దేశభక్తి కలిగి ఉండాలని, సోదర భావం, సహాయం చేసే గుణము కలిగి ఉండాలని, మంచి అలవాట్లు అలమరచూకోవాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి అని, ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాలు తెచ్చుకుని గురువులకు, తల్లిదండ్రుల కు మంచి పేరు తీసుకురావాలని సూచించినారు. లైసెన్స్ లేకుండా ద్విచక్ర వాహనాలను నడపరాదన్నారు అది నేరమన్నారు కొంతమంది విద్యార్థులు దూ మాపనానికి అలవాటు పడి వారి ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారు అని తెలియజేశారు ఎట్టి పరిస్థితుల్లో ధూపం చేయవద్దని జీవితాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు సోదరీమణులపట్ల తల్లిదండ్రుల పట్ల స్నేహితు ల పట్ల మర్యాదగా వ్యవహరించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# రామగుండం లో చీకట్లను పారద్రోలి వెలుగులు విరజిమ్మేల

# కృషి చేస్తున్న రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్.....



రామగుండం **/నవంబర్ 19(జనం రిపోర్టర్):** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రధానమైన రహదారులలో వీధి లైట్లు సరిగా లేక ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తుల మేరకు స్పందించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆర్ ఎఫ్ సి ఎల్ కంపెనీ యాజమాన్యాన్ని వీధిలైట్లు కావాలని కోరగా,మంగళవారం ఆర్ ఎఫ్ సి ఎల్ కంపెనీ సీజీఎం ఉదయ్ రాజ్ హన్స్, హెచ్ఆర్ అధికారి ఉదయ్ లు దాదాపుగా 11 లక్షల 55 వేల విలువగల 340 (90వాట్స్)వీధిలైట్లను స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మున్సిపల్ అధికారులకు అందజేయడం జరిగింది.. ఈ సందర్భంగా ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి గారు మాట్లాడుతూ.. గడచిన పదేళ్లలో బీఆర్ఎస్ అధికారంలో ఉండి ప్రజల సమస్యలను పక్కనపెట్టి కేవలం దందాలకు, దోపిడీలకు, అరాచకాలకు మాత్రమే పని చేస్తూ పరిపాలన చేయడం వల్ల విజ్ఞులైన రామగుండం ప్రజలు వారిని చిత్తుచిత్తుగా ఓడించడమే కాక, దాదాపుగా గత 30




సంవత్సరాలుగా రామగుండం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ, తన శక్తి మేర ప్రజా అవసరాలను తీరుస్తూ రామగుండం నియోజకవర్గ అభివృద్ధి కేవలం రాజ్ ఠాకూర్ తోనే సాధ్యమని నమ్మి భారీ మెజారిటీతో గెలిపించడం జరిగింది. గెలిచిన నాటినుండి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రజా పాలన కొనసాగిస్తూ ప్రజా అవసరాలకై పాటుపడుతూ, ఇక్కడి స్థానిక పరిశ్రమల డిఎంఎఫ్టి సిఎస్ఆర్ తదితర నిధులను వారి బాధ్యతగా నియోజకవర్గానికి అందించాలని, అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని పదేపదే వారికి సూచించగా, గతంలో ఆర్ ఎఫ్ సి ఎల్ కంపెనీ యాజమాన్యం దాదాపుగా 5 లక్షల విలువచేసే వీధిలైట్లను అందించడంతోపాటుమంగళవారం దాదాపుగా 11 లక్షల 55వేల రూపాయల విలువగల 340 వీధిలైట్లను అందించి, ఈ ప్రాంత అభివృద్ధికి వారు సహకరిస్తున్న తీరుకు కాంగ్రెస్ పార్టీ పక్షాన వారికి కృతజ్ఞతలు తెలియజేయడంతో పాటు, గడిచిన 10 ఏళ్లలో రామగుండం అభివృద్ధికై ఇక్కడి పరిశ్రమల సహకారం, భాగస్వామ్యం తీసుకురావడంలో విఫలమైన బీఆర్ఎస్ నాయకులు నేడు జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి జీర్ణించుకోలేక కాంగ్రెస్ పార్టీ పై,రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పై ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని పలుచన చేయడానికి కొన్ని తప్పుడు అనాలోచిత, అజ్ఞానపు, అనవసరపు మాటలు మాట్లాడుతున్న తీరును ప్రజలందరూ గమనిస్తున్నారని, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ని విమర్శిస్తే ఆకాశం మీద ఉమ్ము వేసినట్టేనని, ఇకనైనా బిఆర్ఎస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకపోతే ప్రజలే వారిని ఎక్కడికక్కడ నిలదీసి జరుగుతున్న అభివృద్ధిని వారికి వివరిస్తారని, ఇకనైనా వారు పద్ధతిని మార్చుకోవాలని హెచ్చరించడంతోపాటు, ఎన్టిపిసి ఏ టైప్ గేట్ నుండి గౌతమ్ నగర్ సెంటర్ వరకు వీధిలైట్లు లేక ఎంతోమంది ప్రమాదాలకు గురై చనిపోయిన సంఘటనలు కూడా అనేకం, అలాంటి ఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా ఉండేలా గౌరవ రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యంతో చర్చించి, ఆ పనులు త్వరగా జరిగేలా ఆదేశాలు ఇవ్వగా, పనులు ప్రారంభమై పిల్లర్ల వరకు పూర్తి అయ్యాయని అతి త్వరలోనే పూర్తిస్థాయిలో పనులు జరిగి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు జరుగుతుందని, అభివృద్ధిపై తప్పుడు విమర్శలు చేస్తున్న టిఆర్ఎస్ నాయకులు ఒకసారి అక్కడికి వెళ్లి జరుగుతున్న అభివృద్ధి పనులను చూడాలని వారికి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళా విభాగం నాయకురాలు, ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారులు, మున్సిపల్ అధికారులు ఉన్నారు.

## ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ గోదావరిఖని స్కల్బర్స్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ మహిళా కానిస్టేబుల్ సుమలతకు ఘనంగా సత్కారం....




రామగుండం **/నవంబర్ 19(జనం రిపోర్టర్):** వీర వనిత ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి సందర్భంగా ఆమె యొక్క ధైర్యాన్ని సాహసాన్ని అలాగే తన పాపను రక్షించుకుంటూ యుద్ధం చేయడాన్ని కొనియాడుతూ... మన దగ్గరగా ఉన్న ఝాన్సీ లక్ష్మీబాయి లాంటి వారిని మహిళా పోలీసులను సన్మానించాలని, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ గోదావరిఖని సంస్థ ఒక మంచి మెసేజ్ ఇవ్వాలని ట్రాఫిక్ ఎస్ఐ హరి శేఖర్ మాట్లాడుతూ.. అంత గొప్ప వీరవనితను ఆదర్శంగా తీసుకుని మా మహిళా కానిస్టేబుల్ ఉత్తమంగా పనిచేస్తుందని, ఇంకా స్ఫూర్తినిస్తుందని ఇంపాక్ట్ గోదావరిఖని సంస్థను ప్రశంసిస్తూ, విద్య వైపు ఎక్కువగా ఆలోచించి పోస్ట్ గ్రాడ్యుయేట్లనున పిహెడ్డీలను చేసేలా మీ సంస్థ ప్రోత్సహిస్తే బాగుంటుందని తగు సూచన చేశారు. అధ్యక్షుడు రమేష్ అబ్బా, కార్యదర్శి దేవి లక్ష్మీ నరసయ్య, సలహాదారులు వేరుకొండ కోటేష్ గౌడ్, సభ్యులు ఒరుగొండ విజయ శంకర్, బుస ప్రదీప్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రతి సోమవారం మున్సిపల్ కార్యాలయంలో గ్రీవెన్స్ ఏర్పాటు

రేపల్లె నవంబర్ 19 జనం రిపోర్టర్ : ప్రతి సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రీవెన్స్ కార్యక్రమం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు తెలియజేశారు మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గతంలో జరిగిన విధంగా ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు పట్టణ ప్రజలు పట్టణంలోని తమ సమస్యలను గ్రీవెన్స్ తెలియజేయవచ్చునని ఆయన తెలియజేశారు . మంచినీటి సమస్య .రహదారులు. విద్యుత్ దీపాలు, డ్రైనేజీలు. సమస్యలు పట్టణ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలిగిన గ్రీవెన్స్ లో రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలని ఆయన తెలియజేశారు

# గుంటగాని పరామర్శించిన వైసిపి ఇంచార్జి దద్దాల

**ఆనందం వ్యక్తంచేసిన దళిత నాయకులు గుంటగాని**

**పార్టీలకు అతీతంగా పరామర్శించలు చేస్తున్న దద్దాల**



(కనిగిరి నవంబర్ 19 జనంరిపోర్టర్ ): కనిగిరి నియోజకవర్గం పెద్ద చెర్లోపల్లి మండలం బుద్దారెడ్డి పల్లెలో ఆంధ్రప్రదేశ్ దళిత రైతు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గుంటగాని పేతురు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న కనిగిరి నియోజకవర్గం వైసిపి ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారు త్వరగా కోలుకొని దళిత బహుజనుల కోసం పోరాటం చేయాలని ఆకాం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. స్వయంగా నియోజకవర్గం ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఇంటికి వచ్చి తన యోగక్షేమాలు అడిగితెలుసుకోవడంతో గుంటగాని పేతురు అనందం వ్యక్తం చేశారు.ఇదిలా ఉంటే దద్దాల నారాయణ యాదవ్ తన పార్టీ కార్యకర్తలనే కాకుండ ఇతర పార్టీ మరియు వివిధ ప్రజాసంఘాల వారిని పరామర్శిస్తుండటంతో అందరు ఆయనను ప్రశంచిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పిసిపల్లి జడ్పిటిసి ఓకే రెడ్డి,పిసేపల్లి మండల పార్టీ అధ్యక్షులు బొర్రారెడ్డి, ఎస్సీ సెల్ కటికల వెంకటరత్నం, చింతకుంపల్లి ఎంపీటీసీ భూమిరెడ్డి కొండారెడ్డి,పిసిపల్లి ఎంపీటీసీ చెరుకూరి ప్రసన్న భాస్కర్, గుడిపాడిపల్లి ఎంపీటీసీ నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు ఆదినారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ గొబ్బెల్ల శ్రీను, సీనియర్ నాయకులు పల్నాటి భాస్కర్ రెడ్డి,గుంట గాని రాంబాబు,మాజీ సర్పంచ్ చెరుకూరి దేవమ్మ,చెరుకూరి అనిల్, జాన్వెసలి, యేసు, ఇమ్మానియేలు, తదితరులు పాల్గొన్నారు

## ఎటపాక మండలం నూతన ఎంపీడీవో ప్రేమ్ సాగర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీటీసీ సర్పంచ్



ఎటపాక **/నవంబర్ 19(జనం రిపోర్టర్):** గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి. అల్లూరి సీతారామరాజు జిల్లా, ఎటపాక మండలం నూతన ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన ఇ.ప్రేమ్ సాగర్ ని, గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, పురుషోత్తపట్నం సర్పంచ్ బుద్ధా ఆదినారాయణ, మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఇ.ప్రేమ్ సాగర్ కూనవరం మండలంలో ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తుండగా ప్రస్తుతం ఎటుపాక మండలం ఎంపీడీవో గా పూర్తిస్థాయి బాధ్యతలను చేపట్టియున్నారు ఎటపాక మండలంలో ఉన్న సమస్యలను పూర్తిస్థాయిలో రూపుమాపి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు తల వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, పురుషోత్తపట్నం సర్పంచ్, బుద్ధా ఆదినారాయణ, పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్లను బాధితులకు అందజేసిన ఎస్సై




అమరచింత వనపర్తి నవంబర్ 19 జనం రిపోర్టర్: వనపర్తి జిల్లా అమరచింత, మహబూబ్ నగర్ జిల్లా చిన్న చింతకుంట మండలాలకు చెందిన 11 మంది బాధితులు ఇటీవల తమ ఫోన్లను వివిధ కారణాలతో పోగొట్టుకున్నారు. ఈ నేపథ్యంలో అమరచింత ఎస్సై సురేష్ బాధితులు ఇచ్చిన దరఖాస్తులను సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ట్రెస్ చేసి మంగళవారం అమరచింత పోలీసు స్టేషన్ లో బాధితులకు అప్పజెప్పారు. చిన్నచింతకుంట మండలానికి చెందిన తెలుగు సీతన్న జి. కృపాకర్ అమరచింత మండలానికి చెందిన అనిరుద్, పరశురాములు, అఖిల్, కుమార్, అనిరుద్, నామాల లక్ష్మయ్య, నరేందర్ , రోజమ్మలకు వారు పోగొట్టుకున్న ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ ఫోన్ పోగొట్టుకున్న బాధితులు స్థానిక మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మీ సేవలో ఫిర్యాదు చేసిన తర్వాత ఫోను కనిపెట్టి బాధితులకు అప్పజెప్పడం మరింత సులువు అవుతుందని ఎస్ఐ తెలిపారు. ఇప్పటివరకు 17 దరఖాస్తులు రాగా వాటిలో 51 ఫోన్లు రికవరీ చేసి బాధ్యతలకు అందజేసినట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు.

## సైబర్ నేరాలపై విద్యార్థిని విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

**సాధ్యమైనతంవరకు సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలి**

**విద్యార్థునులు ఇవిటిజింగ్ పై అప్రమత్తంగా ఉండాలి**

**కనిగిరి ఎస్ఐ టి. శ్రీరామ్**



(కనిగిరి నవంబర్ 19 జనంరిపోర్టర్ ): ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కనిగిరి సీఐ షేక్ ఖాజావలి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు స్థానిక ఎస్ఐ టి.శ్రీరామ్ మంగళవారం విద్యార్థిని, విద్యార్థులకు పలు అంశములపై అవగాహన కలిపించారు. ప్రధానంగా సెల్ ఫోన్ వాడటంవలన సైబర్ నేరాలు ఎక్కువవుతు న్నాయని విద్యార్థిని వింద్యార్థులు సెల్ ఫోన్ కు దూరంగా ఉండి చదువుపై దృష్టిపెట్టాలని సూచించారు.సైబర్ నేరగాళ్ల ఏకైక ఆయుధం సెల్ ఫోన్ అని దాని ద్వారా వివిధ కోణాలలో మన డబ్బులు గుంజుతున్నారని తెలిపారు. మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్ మొదలగు అంశాలపై కనిగిరి ఎస్ ఐ శ్రీరామ్ అధ్యాపకుల సమక్షంలో కళాశాల విద్యార్థులతో సమావేశమై సైబర్ నేరాలలో తగు జాగ్రత్తలు తీసుకొని వాటి బారిన పడకుండా ఉండాలని సూచించారు , ఒకవేళ సైబర్ క్రైమ్ లో బాధితులయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఫిర్యాదుచెయ్యాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## కార్తీక దీపం - భక్తిశ్రద్ధలతో వెలుగులు నింపే పండుగ



పొన్నూరు నవంబర్ 19. జనం రిపోర్టర్: చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఆవరణంలో కార్తీకదీప కాంతుల ప్రజ్వలనతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. కార్తీక మాసం సందర్భంగా యూనివర్సిటీ ప్రాంగణంలో శోభాయమానంగా తీర్చిదిద్దిన రంగవల్లికలో పరమశివున్ని లింగాకృతిలో ఆవిష్కరించారు. అనంతరం శివున్ని స్తుతిస్తూ కోటి దీపాలను ప్రజ్వలన గావించి, అభిషేకాలు నిర్వహించి భక్తిని చాటుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన విజ్ఞాన్స్ సంస్థల చైర్మన్ లావు రత్తయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్తీక మాసం హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైనదన్నారు. కార్తీక మాసంలో వ్రతాలు ఆచరిస్తే మంచిదని, దానితో పాటు సత్యనారాయణ స్వామి వ్రతం, కేదారేశ్వర వ్రతాలు జరుపుకోవాలన్నారు. అన్ని మాసాల్లోకెల్లా కార్తీకమాసం చాలా విశిష్టమైన మాసమన్నారు. ఈ రోజు శివపార్వతులు, శ్రీమహావిష్ణువు, కార్తికేయుడు, అగ్నిదేవున్ని పూజించడం ఆనవాయితీగా వస్తుందని తెలియజేసారు. ఈ పండుగ వెలుగుల పర్వంగా పంచభూతాలను, సత్య ధర్మాలను గుర్తుచేస్తూ మానవ జీవితానికి కొత్త వెలుగులు నింపుతుందన్నారు. కార్తీక దీపం రోజున చుట్టూ వెలిగించే దీపాలు అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదిస్తాయని పేర్కొన్నారు. కార్తీక దీపం పండుగను జరుపుకోవడం ద్వారా భక్తి, ఆధ్యాత్మికత, సహజ సిద్ధమైన జీవన విధానాలకు మార్గదర్శకం కూడా అవుతుందన్నారు. విద్యార్థులందరూ భక్తిభావాలను పెంపొందించుకోవాలని, జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో వైస్ చాన్స్లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు ప్రపంచ మరుగు దొడ్ల దినోచవం



రేపల్లె నవంబర్ 19 జనం రిపోర్టర్: నేడు ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం" సందర్భంగా మంగళవారం నిజాంపట్నం మండలంలో మండల ప్రజా పరిషత్ ఆఫీస్ ముందు విద్యార్థిని విద్యార్థుల ద్వారా మానవహారం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్కూల్లలో ఆఫీసుల్లో మరియు ఇళ్ల దగ్గర ఉన్న టాయిలెట్స్ ని శుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా మనకు ఎటువంటి హానికర వ్యాధులు రాకుండా ఉంటాయని భోజనం తినేముందు చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి అని విద్యార్థులకు తెలియజేశారు ఆ తరువాత మండలంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇ ఓ పి ఆర్ డి ఎం రవి శంకర్ , ఎం ఈ ఓ ఆర్ శోభ చంద్ , నిజాంపట్నం పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక



# సిపిఎం పార్టీ హనుమకొండ జిల్లా రెండో మహాసభలు విజయవంతం చేయండి



హసన్ పర్తి మండలం నవంబర్19 జనం రిపోర్టర్: హసన్పర్తి ఎస్.పి.ఆర్ ఫంక్షన్ లో సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం జరిగింది ఈ సమావేశము సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పుల్ల అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నాయకులు సిపిఎం పార్టీ జిల్లా సెక్రెటరీ నెంబర్ వాసుదేవ రెడ్డి మరియు గాద ప్రభాకర్ రెడ్డి జిల్లా సెక్రెటరీ నెంబర్ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి పార్టీ 2014లో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చలేదని సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని ఇప్పటివరకు ఊసేలేదు ఆయన అన్నారు ఇల్లులు నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టిస్తానని ఇప్పటివరకు జాడే లేదన్నారు ప్రభుత్వ ఆస్తులన్నిటిని ప్రైవేటుగా చేస్తున్నారు శ్రీరాముని పేరు చెప్పి మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్నారు అని ఆయన అన్నారు మరియు జిల్లా సెక్రెటరీ నెంబరు గాధ ప్రభాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలోనికి రాకముందు ఆరు గ్యారెంటీలు ఇస్తానని చెప్పి ఇప్పటివరకు ఏ ఒక్క గ్యారెంటీ కూడా సంపూర్ణంగా నెరవేర్చలేదు అని ఆయన అన్నారు వితంతువులకు 4000 రూపాయల పెన్షన్ ఇస్తానని ఇవ్వలేదు, గృహ మహిళలకు 2500 ఇస్తానని హామీ ఇచ్చారు కానీ ఇప్పటివరకు ఇవ్వలేదు అన్నారు రైతులకు మద్దతు ధర ఇస్తానని ఇవ్వడం లేదు అని అన్నారు గ్రామాల్లో ఉన్న కూలీకి 12 వేల రూపాయలు ఇస్తానని ఇప్పటివరకు ఇవ్వలేదు అని అన్నారు రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తానని ఇప్పటివరకు సగమే చేశారు అని ఆయన డిమాండ్ చేశారు మిగతాది కూడా చేయాలని సిపిఎం పార్టీ గా డిమాండ్ చేస్తుందని ఆయన అన్నారు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుమ్మడి రోజుల రాములు పాల్గొని డిసెంబర్ జరగబోయే 14,15తేదీలలో జిల్లా మాసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ అన్నారు ఇల్లు లేని నిరుపేదలకు ఎక్కడ భూ పోరాటం చేస్తున్నారో అక్కడే సర్వే చేసి అరులైన వారికి ఇల్లు కట్టించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మందు సుచందర్, గబ్బర్,సతీష్, జూకంటి పద్మ,వేలు సుమన్, వేలు రజిత,పిండాల రవి, దేవరకొండ రమేష్,తదితరులు పాల్గొన్నారు

# 116 ఏళ్ల వృత్తం మృతి




కాకినాడ జిల్లా, జగ్గంపేట ,జనం రిపోర్టర్, నవంబర్ 19: జగ్గంపేట కు చెందిన శతాధిక వృద్ధుడు బూరా చిన్నఅప్పారావు సోమవారం రాత్రి మృతి చెందారు. జగ్గంపేట లోని అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన ఆయన సుమారు 116 సంవత్సరాలు జీవించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇందిరాగాంధీ ముఖ్యమంత్రిగా ఉన్న సమయము నుంచి ఈయన రాజకీయాల్లో పనిచేస్తూ చివరి దశ వరకు జోరుగా పనిచేశారు. ఎంతోమంది ముఖ్యమంత్రులు, మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి నడిచారు. ఆయనకు పలువురు నివాళులర్పించారు.

# సుప్రీం కోర్టు తీర్పునే ధిక్కరిస్తారా... బి మాలలు ఆత్మ పరిశీలన చేసుకోవాలి..

ఎస్సీ వర్గీకరణ పోరాటం ఈనాటిది కాదు...

– తెలంగాణ మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు...



రామగుండం /**నవంబర్ 19(జనం రిపోర్టర్):** ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలు పోరాటం చేస్తామనడం ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును దిక్కరించడమేనని, తెలంగాణ మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ పోరాటం ఈనాటిది కాదని, చరిత్రలో లిఖించదగిన దళితుల ఆత్మగౌరవ ఉద్యమం అని పేర్కొన్నారు. షెడ్యూలు కులాల వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ నాయకత్వాన దశాబ్దాల కాలంగా జరుగుతున్న పోరాటమని, గత ప్రభుత్వాలు శాసనసభలో ఎస్సీ వర్గీకరణ కు అనుకూలంగా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసిన సందర్భంలో అప్పుడే వర్గీకరణ వద్దని మాలలు ఎందుకు అభ్యంతరం చెప్పకుండా మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. మొదటి నుంచి ఎస్సీ వర్గీకరణ పై అభ్యంతరాలు చెప్పకుండా ఉన్న మాలలు ఇప్పుడు దళిత పోరాటం ఫలించి, ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ జరగడం న్యాయబద్ధమేనని అందుకు రాష్ట్రాల ప్రభుత్వాలు వర్గీకరణ చేయాలని తీర్పు వెల్లడించిందని, ఈ తీర్పును గౌరవించాల్సింది పోయి ఇప్పుడు వర్గీకరణ వద్దంటూ అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ మాల వర్గం కు చెందిన ప్రజాప్రతినిధులు, మాలలు బహిరంగ సభలు పెట్టడం సుప్రీంకోర్టు తీర్పును ధిక్కరించడమేనని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను ప్రభుత్వం శరవేగంగా చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఉద్యోగ నియామకాలు కూడా వర్గీకరణ ప్రాతిపదికనే చేపట్టాలని కోరారు.

# సింగరేణి లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాల చెల్లింపు లో అన్యాయం....

సెమి స్కిల్డ్ లో పని చేస్తున్న వారికి అన్ స్కిల్డ్ , హైస్కిల్డ్ లో పని చేస్తున్న వారికి సెమిస్కిల్డ్ వేతనాలు చెల్లించడం సరైంది కాదు...

కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తాం...

ఏఐటియుసి నాయకులు...




రామగుండం/**నవంబర్ 19(జనం రిపోర్టర్):** సింగరేణి లో సివిల్ డిపార్ట్మెంట్ లో పని చేస్తున్న సెమీస్కిల్డ్ కార్మికుల కు అన్ స్కిల్డ్, హైస్కిల్డ్ లో పని చేస్తున్న వారికి సెమీ స్కిల్డ్ వేతనాలు చెల్లించడం అన్యాయమని, వివిధ ట్రేడ్ లలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు చెల్లింపులో న్యాయం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్ లు పేర్కొన్నారు. సోమవారం రాత్రి గోదావరిఖని భాస్కర్ రావు భవన్లో జరిగిన సివిల్ డిపార్ట్మెంట్ లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ, సింగరేణి లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు పనికి తగ్గ వేతనాలు యాజమాన్యం చెల్లించడం లేదని, దీని పై ఈ నెల 28న జరిగే స్ట్రక్చర్ సమావేశంలో యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని వారు తెలిపారు. సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు పేర్మెనెంట్ కార్మికుల లాగానే పని చేస్తున్నారని కాని వారికి ఇచ్చే




వేతనాలు చాలా తక్కువగా ఉన్నాయని గత పది సంవత్సరాల కాలంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం గానీ సింగరేణిలో ఉన్న టిజిబికేఎస్ యూనియన్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల గురించి ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదని వారు పేర్కొన్నారు.సింగరేణి సివిల్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు యాజమాన్యం తక్కువ పేమెంట్ చేయడం వల్ల వారు ఆర్థిక దోపిడీకి గురవుతున్నారని వారు పేర్కొన్నారు. ట్రేడ్స్ మెన్ విభాగంలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సెమీ స్కిల్డ్, హైస్కిల్డ్ వేతనాలు చెల్లించాల్సి ఉండగా అన్ స్కిల్డ్ వేతనాలు చెల్లిస్తున్నారని వారు పేర్కొన్నారు. ఏఐటియుసి గుర్తింపు సంఘం గా గెలిచిన తరువాత కాంట్రాక్టు కార్మికుల కు లాభాల్లో వాటా బోనస్ పది వేలు చెల్లించాలని యాజమాన్యాన్ని కోరడం జరిగిందని, కాని యాజమాన్యం ఐదు వేల రూపాయలు ఇచ్చేందుకు ఒప్పుకున్నారని, కాంట్రాక్టు కార్మికుల కు లాభాల్లో వాటా బోనస్ ఇప్పించడం ఏఐటియుసి ఘనత వారు పేర్కొన్నారు. అదేవిధంగా కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించిన అన్ని సమస్యలను ఈ నెల 28న జరిగే స్ట్రక్చర్ సమావేశంలో యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని అన్నారు. సింగరేణి కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆర్జీవన్ ఏరియా అధ్యక్షులు కామ్రేడ్ ఎం.ఏ గౌస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు సంకె అశోక్, వెంకటరెడ్డి, బిట్టి వెంకటేశ్వర్లు, దాసరి శ్రీనివాస్ మరియు సింగరేణి సివిల్ కాంట్రాక్ట్ కార్మిక నాయకులు బి రాజయ్య, పోషం, హరికృష్ణ, రామాంజన్, సతీష్, శంకర్ వీరాచారి, మధు, రవీందర్, రమేష్ అజయ్ తో పాటు దాదాపు 100 మంది సివిల్ కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



హసన్ పర్తి మండలం /**నవంబర్ 19(జనం రిపోర్టర్):** వరంగల్ నగర పరిధిలోని 65వ డివిజన్ ఎల్లాపూర్ గ్రామంలో గల ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని ఎన్నోసార్లు అధికారులకు విజ్ఞప్తులు చేశాం ఎలాంటి చర్యలు లేవు అదే సమయంలో ప్రజా పాలన ముఖ్యమంత్రి కార్యాలయంలో ఇచ్చిన ఎలాంటి ప్రయోజనం లేదు అదే సమయంలో కలెక్టర్ ఆర్ డి ఓ ఎమ్మార్వోకు వినతి పత్రాలు ఇచ్చిన నిమ్మకు నీరెతనట్టుగా వివరిస్తున్నారు తప్ప ఈ ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని ఉద్దేశం కూడా లేదు ఎందుకంటే ఆర్ డి ఓ ఎమ్మార్వో 15 రోజుల్లో విషయాన్నీ తేలుస్తామని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చి వెళ్లిపోయారు వెళ్లిపోయిన కొంతకాలానికి ఎల్లాపూర్ లో గల చేపల కేంద్రానికి సంబంధించిన రెండు భవనాలు అనగా (చేపల కేంద్రానికి సంబంధించిన . కలిగిరి భవనాన్ని కొంతమంది వ్యక్తులు జెసిబిలతో కూలగొట్టిన గ్రామస్తులు ఎమ్మార్వో కు ఫోన్ చేస్తే వచ్చి చూసి వెళ్ళాడు తప్ప ఆ వాహనాలను సీజ్ చేయకుండా మళ్లీ ఈ వైపు వస్తేకేసులు పెడదామన్నారే తప్ప ఎలాంటి చర్యలు లేవు అదే సమయంలో వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజ్ కు విషయాన్ని తెలియజేయడంతో వెంటనే ఆపాలని ఆదేశించారు ఆ కొంతకాలమాగినంక ఈ చేపల కేంద్రానికి సంబంధించిన పెద్ద గోదామును కూల్చివేశారు వీటిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా అధికారులంతా పట్టించుకోకుండా ప్రభుత్వ భూములు ఎటు పోతే మాకేంటి అనే పరిస్థితిలో ఉన్నారు కనీసం ప్రభుత్వం ఇచ్చే జీతానికైనా పనిచేయడం లేదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు ఇప్పటికైనా ఎల్లాపూర్ లో గల సర్వే నెంబర్ 246.లో గల భూమి లో గ్రామపంచాయతీ చేపల చెరువు అని రాసి ఉండగా మరియు ఇట్టి స్థలంలో 1973లో సుబ్రహ్మణ్యం మంత్రి ఈ శిలాఫలకాన్ని ఆవిష్కరించి చేపల కేంద్రాన్ని ప్రారంభించారు అదే సమయంలో ప్రైవేటు వ్యక్తుల భూములలో ఎక్కడైనా శంకుస్థాపన జరిగిందాఈ కబ్జాదారులను ఎన్నోసార్లు ఆర్డిఓ ఎమ్మార్వో కు పేపర్లు చూపించమంటే చూపించకుండా ఉన్నారు ఎందువల్ల మరియు316 అంగడి భూమి లో 10 గుంటలలో పశువుల దవాఖాన కట్టినారు డాక్టర్ పివి రంగారావు విద్యాశాఖ మంత్రి గా ఉన్నప్పుడు ప్రాథమిక పాఠశాల గ్రౌండ్ కొరకు 20 గుంటల భూమిని కేటాయించారు ఈ రెండు స్థలాల గురించి అధికారులు ప్రైవేట్ స్థలము కాకపోతే వెంటనే ప్రభుత్వ స్థలమని బోర్డులు ఏర్పాటు చేయాలి కాపాడి పేద ప్రజలకు ఇందిరమ్మ కట్టించే ఇండ్లను కడతామని ఎమ్మెల్యే నాగరాజు, వచ్చిన సందర్భంలో ప్రకటించారు(అంబేద్కర్ భవనానికి ఐదు గంటల స్థలాన్ని గతంలో ఉన్నటువంటి సర్పంచ్ కేటాయించారు ఎందుకంటే ఇది గ్రామపంచాయతీ అంగడి స్థలం గనుక కేటాయించారని తెలిపారు) అదే సమయంలో ప్రభుత్వ భూములు కోల్పోయిన గ్రామాలు అంధకారంలోకి నెట్టబడుతుయి అదే సమయంలో ప్రభుత్వ కార్యాలయాల కోసం వీటికి హద్దులు పెట్టి వీటిని కాపాడవలసిందిగా బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నే దునూరి రాజమౌళి ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం పట్టించుకోకపోతే కార్యాచరణ ప్రకటిస్తాం సీఎం కార్యాలయం ముట్టడిస్తాం అన్నారు



# చౌక డిపో ఎంఎల్ సి పాయింట్ ను తనిఖీ చేసిన ఆర్డిఓ

చౌక డిపోల ద్వారా బియ్యం, కందిపప్పు, పంచదార పంపిణీ



నరసాపురం, నవంబర్ 19 జనం రిపోర్టర్ :నర్సాపురం లోని మార్కెట్ యార్డులో ఉన్న పౌరసరఫరాల సంస్థ గిడ్డంగులను (ఎంఎల్ సి పాయింట్) రెవిన్యూ డివిజనల్ అధికారి దాసి రాజు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గిడ్డంగులలో ఉన్న నిత్యావసర సరుకులను తనిఖీచేసి రికార్డులను, స్టాక్ బుక్ లను పరిశీలించారు. పేద ప్రజలకు రేషన్ షాపుల ద్వారా అందించే నిత్యావసర సరుకుల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేద ప్రజలకు అందించే రేషన్ సరుకులు సకాలంలో డిపోలకు అందించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎటువంటి అవకతవకలు జరగకుండా చూడాలన్నారు.డిసెంబరు నెల రేషన్ కు సంబంధించి కందిపప్పు,పంచదార,రెండు రకాల సరుకులను రేషన్ షాపుల ద్వారా అందజేస్తారన్నారు. ఒక కేజీ కందిపప్పు రూ.67లు , అరకిలో పంచదార రూ.17లు చొప్పున ఒక కార్డు దారునికి అందజేస్తారన్నారు. బియ్యం ఉచితంగా ఇస్తారన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం అందించే మూడు సరుకులను ప్రతి కార్డు దారునికి అందే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కందిపప్పు,పంచదారకు సంబంధించి సకాలంలో డిడి ప్రక్రియను పూర్తిచేసుకుని కట్టిన రేషన్ షాపులకు నిత్యావసర సరుకులు పంపడం జరుగుతుందని ఆర్డీవో దాసిరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దారు ఐ.వి.వి. సత్యనారాయణ, ఎం ఆనంద్ రావు తదితరులు ఉన్నారు.

# టీబీజీ 104 మినుము విత్తనాలు అందజేత




వేటపాలెం నవంబర్ 19 ( జనం రిపోర్టర్) : మండల పరిధి లోని చల్లారెడ్డి పాలెం, అక్కయ్యపాలెం పంచాయితీలో నిర్వహించిన సామూహిక ప్రదర్శన క్షేత్రాల పథకం క్రింద 75 ఎకరాలలో 7.5 క్వింటాల టీబీజీ 104 మినుము విత్తనాలను మంగళవారం అందించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ జి రమేష్ మాట్లాడుతూ ఈ రకం విత్తనాలు అన్ని కాలాలకు అనుకూలంగా ఉంటాయని నీటి సదుపాయం ఉన్నట్లయితే ముందు ఒకసారి పూత దశలో, మరొకసారి కాయ దశలో నీటిని అందించినట్లయితే ఎకరాకు 6 నుండి 8 క్వింటాల దిగుబడి వస్తుందన్నారు. మినుముల పంటలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలను రైతులకు వివరించారు. అనంతరం జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ సహాయ సంచాలకులు కె రత్నకుమారి మాట్లాడుతూ ఈ రకం విత్తనాలు వాతావరణాన్ని తట్టుకొని అధిక దిగుబడి ఇస్తాయన్నారు. విత్తన శుద్ధికి కేజీ విత్తనాలకు 5 %ఎశ్రీ% ఇమిడక్లోరోఫిడ్ లేదా రెండు గ్రాముల సర్బెండొజిన్ మందులు కలిపి విత్తన శుద్ధి చేసుకున్నట్లయితే 30 రోజుల వరకు రసం పీల్చే పురుగులు నుండి పంటను కాపాడుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఖుషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త టీ వెంకటేశ్వర రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు జస్వంత్, గోపికృష్ణ, వ్యవసాయ సహాయకులు జ్యోతి, శివ నాగబాబు, వినయ్, సెరేనా, రూఫియా, కుసుమకుమారి, ఏపీ సి ఎన్ ఎఫ్ స్టాఫ్, రైతులు పాల్గొన్నారు.

# అమరచింతలో జాతీయ ఉపాధి హామీ పథకం

## 3 వ విడత సామాజిక తనిఖీ



అమరచింత వనపర్తి జిల్లా /**నవంబర్ 19(జనం రిపోర్టర్):** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద 2023 ,2024 సంవత్సరానికి సంబంధించి అమరచింత మండలంలోని 14 గ్రామాలలో జరిగిన 282 పనుల ఖర్చుపై మంగళవారం అమరచింత మండల కేంద్రంలో సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు. అడిషనల్ డిఆర్డిఏ నాగేంద్రం ఆధ్వర్యంలో మండలంలోని 14 గ్రామాలలో 282 పనులు చేపట్టగా వీటికిగాను ఈజీఎస్ కింద ఒక కోటి 54 లక్షలు అలాగే పంచాయతీరాజ్ కింద ఒక కోటి 22 లక్షల పనులు జరిగాయని అధికారులు నిర్ధారించారు. ఈ పనులకు మొత్తం రెండు కోట్ల 70 లక్షలకు పైగా ఖర్చు జరిగిన ట్లు అధికారులు సోషల్ ఆడిట్ ద్వారా నిర్ధారించారు. ఈ క్రమంలో 56,468 రూపాయలను రికవరీ రికవరీ అధికారులు తెలిపారు. 5000 రూపాయల జరిమానా విధించినట్లు అధికారులు తెలిపారు టీఆర్ఏఈ నుండి 32000 రికవరీ చేసినట్లు అది గాలు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఏపిడి సుల్తాన్ ఏ వివో రహీం అబ్రిష్ మెన్ సత్యనారాయణ రెడ్డి ఎంపీడీవో శ్రీనివాసులు ఏపీ వరకు ఎంపీఓ నరసింహులు ఎస్ఆర్పి ముత్తయ్య టిఏఎస్ రఘుపతి రెడ్డి మల్లికార్జున్ తో పాటు ఈజీఎస్ పంచాయతీ రాజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి రీ సర్వే చేసి పరిహారం అందించండి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



పోలవరం/**నవంబర్ 19(జనం రిపోర్టర్):** ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నిర్వాసితుల సమస్యల మీద అసెంబ్లీలో గళం విప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలని తమ భూమిని మరియు ఇళ్లను వదిలి బయటకు వచ్చిన పోలవరం ప్రాజెక్టు నిర్వాసిత ప్రజలకు న్యాయం జరగాలని అసెంబ్లీలో మాట్లాడడం జరిగింది.. చంద్రబాబు పాలనలో 70 శాతం ప్రాజెక్టు పనులను పూర్తి చేశారని తెలియజేశారు, గత ప్రభుత్వంలో ప్రాజెక్టుపై కనీస దృష్టి సారించలేదని తెలియజేశారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ లో ఉన్న పలు సమస్యలపై మరియు 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి రీ సర్వే చేసి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అందించాలని తెలిపారు. వర్షాకాలంలో గోదావరి ప్రభావం వల్ల ఇబ్బంది పడుతున్న మూడు మండలాల గ్రామాలకు (పోలవరం, వేలేరుపాడు, కుక్కునూరు ) తగిన నష్టపరిహారం ఇప్పించవలసిందిగా తెలియజేశారు. పోలవరం ప్రాజెక్టు సందర్శనకు ప్రజలకు మరొకసారి అవకాశం కల్పించాలని తెలిపారు. పోలవరం నిర్వాసితులకు పూర్తిగా న్యాయం జరగాలని, అది కూటమి ప్రభుత్వం వల్లే సాధ్యమవుతుందని తెలియజేశారు...




# అక్రమ పెట్రోల్ డీజిల్ అమ్మకాన్ని నిషేధించండి




గుడిబండ నవంబర్ 19 జనం రిపోర్టర్ : గుడిబండ మండలంలోని కే ఎన్ పల్లి గ్రామంలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్ నిర్వాహకులు మండలంలోని అమ్మకాలు జరుగుతున్నాయి అక్రమ పెట్రోల్ డీజిల్ అమ్మకాన్ని నిషేధించాలని కోరుతూ తహసిల్దార్ కార్యాలయం అలాగే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పెట్రోల్ బంక్ నిర్వాహకులు తిప్పేస్వామి మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో అక్రమంగా కర్ణాటక ప్రాంతం నుంచి పెట్రోల్ డీజిల్ విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు కట్టడి చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి నష్టపరుస్తున్నారని శ్రీ ఏడుకొండల కిసాన పెట్రోల్ డీజిల్ సరైన ధరలకు అమ్మడంతో పాటు నాణ్యమైన డీజిల్ పెట్రోల్ వినియోగదారులు అందిస్తున్నాం అని తెలిపారు డిప్యూటీ తహసిల్దార్ కళ్యాణ్ చక్రవర్తి రీ –సర్వే డిప్యూటీ తహసిల్దార్ రాంభూపాల్ రెడ్డి ,ఏ.ఎస్.ఐ చంద్రశేఖర్ కు వినతి పత్రం అందజేశారు

# కాకుమానులో పొలం పిలుస్తోంది



(కాకుమాను నవంబర్ 19 జనం రిపోర్టర్): మండల కేంద్రము కాకుమాను మరియు గరికపాడు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయాధికారి కె.కిరణ్మయి మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె. కిరణ్మయి వరి పంట పొలాలను సందర్శించి రైతులతో మాట్లాడటం జరిగినది. ఇప్పుడు ఉన్న వాతావరణ పరిస్థితులకు అగ్గి తెగులు ఆశించే అవకాశం ఎక్కువగా ఉన్నదని రైతులకు తెలియజేశారు. ఈ అగ్గి తెగులు నివారణకు ట్రై సైక్లోజోల్ లీటరు నీటికి రెండు గ్రాములు కలిపి ఒక ఎకరానికి 200 లీటర్ల ద్రావణంను పిచికారి చేసుకోవాలని రైతులకు తెలియజేశారు. తదనంతరం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి ప్రభుత్వం వారు కొనుగోలు చేసే దాన్యం యొక్క విధివిధానాల గురించి రైతులకు వివరించారు. తదనంతరం మినుము మినీ కిట్లు విబిఎన్ 8 రకం 100% రాయితీపై రైతులకు అందించడం జరిగినది మరియు సబ్సిడీపై వచ్చిన శనగ విత్తనాలను కూడా రైతులకు అందించడం జరిగినది.ఈ కార్యక్రమంలో పొన్నూరు ఏడిఏ రామకోటేశ్వరి గ మరియు డి ఆర్ సి ఏడిఏ సునీత , వి ఎ ఎ శ్వేతా కృష్ణప్రియ , అంజలి ,హన్సి రత్న లు మరియు ఆయా గ్రామ రైతులు పాల్గొనడం జరిగినది.

# దేశాయిపేట వేటపాలెం పొలం పిలుస్తుంది కార్యక్రమం




వేటపాలెం నవంబర్ 19( జనం రిపోర్టర్): మండల పరిధి లోని దేశాయిపేట, వేటపాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం నిర్వహించినట్లు తెలిపారు.ఇందులో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ రమేష్ , డాక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, ప్రకృతి వ్యవసాయం చేస్తున్నటువంటి సందర్శించడం జరిగింది అని తెలిపారు. వరి పంటలో ఆకు మడత పురుగు యొక్క రెక్కల పురుగు ఉధృతి ఎక్కువగా ఉందని, అందువలన లింగాకర్షక బుట్టలు, జిగురు బట్టలు పెట్టుకోవడం వలన మగ పురుగును ఆకర్షించడం వలన పంట నష్టాన్ని తగ్గించవచ్చు అని తెలిపారు. 22 పోషకాలతో కూడిన బయో కల్చర్ వరి పొలంలో స్ప్రే చేయడం జరిగింది. రైతులకు వరిలో ఆశించి పురుగుల గురించి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం సైంటిస్టులు డాక్టర్ జి రమేష్, డాక్టర్ టీ వెంకటేశ్వర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి ఐ. కాశీ విశ్వనాథ్, ఏ ఈ ఓ సిహెచ్ జశ్వంత్, గ్రామ వ్యవసాయ సహాయకులు కావ్య, సేరిన, రుఫియా,కుసుమ కుమారి, స్టాఫ్ రైతులు పాల్గొన్నారు.

# డిమాండ్లను పరిష్కరించాలని ఎమ్మెల్యే సత్యం కు వినతి...

## తెలంగాణ గ్రామీణ ఆశా కార్యకర్తల సంఘం



రామడుగు, జనం రిపోర్టర్, నవంబర్ 19: తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ గ్రామీణ ఆరోగ్య కార్యకర్తలు (ఆశ) సంఘం జిల్లా అధ్యక్షురాలు రబియ బేగం ఆధ్వర్యంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కువినతి పత్రం సమర్పించారు.2005 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఆశా కార్యకర్తలు నియమించారని అన్నారు.ఆశా కార్యకర్తలకుహెల్త్ కార్డులు ప్రమాద బీమా ఇన్సూరెన్స్ ఇందిరమ్మ ఇండ్లు ఉద్యోగ భద్రత తదితర సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే కు సత్యముకు ఇచ్చిన వినతిపత్రులు సమర్పించారు.. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షురాలు ఎండి రబియా బేగం జి పద్మ డి భూలక్ష్మి ఎం పద్మ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమరచింతలో ఘనంగా ఊరదమ్మ ఉత్సవాలు

### ఉత్సవాల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు



అమరచింత వనపర్తి నవంబర్ 19 జనం రిపోర్టర్: అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీకృష్ణ నగర్ లో వెలిసిన ఊరదమ్మ ఉత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఊరదమ్మ ఉత్సవాలు ప్రతి సంవత్సరం నవంబర్ మాసంలో జరుగుతాయని నిర్వాహకులు తాటికొండ రమేష్ ఉప్పరి వెంకటేష్ తెలిపారు. ఉదయం అమ్మవారికి ఆలయ నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి అభిషేకాలు నిర్వహించిన తర్వాత భక్తులను దర్శనానికి అనుమతించారు. భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్ దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామాన్ని కాపాడే గ్రామ దేవత ఊరదమ్మను దర్శించుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు చైర్పర్సన్ దంపతులు తెలిపారు.



## జయగిరి గ్రామంలో నుండి కాంగ్రెస్ మీటింగుకు వెళ్లిన నాయకులు



హసన్ పర్తి మండలం నవంబర్ 19 జనం రిపోర్టర్: కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పుట్టినరోజు సందర్భంగా హనుమకొండ పాస్టర్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది ఈ సభకు జయగిరి గ్రామంలో నుండి భారీగా కాంగ్రెస్ నాయకులు మహిళలు తరలి వెళ్లడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులురామంచ ప్రభాకర్,గ్రామ ఉపాధ్యక్షులుకసర బోయిన సుభాష్,ఆత్మకూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్పల్లె దయాకర్,రాళ్లపల్లి సదానందంఆటో యూనియన్ మాజీ అధ్యక్షులు,పోగుల రాజ్ కుమార్ కాంగ్రెస్ నాయకులు,కొత్తకొండ వెంకటేష్, ఆరు హరీష్, గౌడ్,సారయ్య,రాజు,మోహన్,పరశురాములు,బిక్షపతి,తాళ్లపల్లి మల్లేశం, మహిళా నాయకులు రమ,ప్రీతి,లచ్చమ్మ,సుగుణ,గౌరమ్మ,సుభద్ర,చుక్కమ్మ, తదితరులు పాల్గొన్నారు

## జీవితంపై విరక్తి చెంది మహిళ ఆత్మహత్య



గుడిబండ **/నవంబర్ 19(జనం రిపోర్టర్):** గుడిబండ మండలంలోని కేకాతి గ్రామానికి చెందిన విశ్వనాధ్ భార్య శ్వేత (41) కడుపునొప్పి తాళలేక ఆత్మహత్యకు పాల్పడింది ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కేకాతి గ్రామానికి చెందిన శ్వేత అనే మహిళ కడుపునొప్పి బాధ తాళలేక జీవితంపై విరక్తి చెంది తన ఇంటిలో ఎలుక మందు తాగి ఆత్మహత్య చేసుకుంది విషయం తెలుసుకున్న తన భర్త విశ్వనాథ్ హుటాహుటిన మడకశిర ప్రభుత్వాసుపత్రికి హిందూపురం తరలించగా ఆమె పరిస్థితి విషమించడంతో డాక్టర్ల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆమె మృతి చెందడంతో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించారు. మృతురాలి అన్న శ్రీనాథ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ వెంకటేష్ నాయక్ పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధి ఎంపీ ధ్యేయం

### మండల అధ్యక్షులు అమరవరపు అశోక్



వెలేరుపాడు**/నవంబర్ 19(జనం రిపోర్టర్):** ఏలూరు జిల్లా వేలేరుపాడు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు అమరవరపు అశోక్ అధ్యక్షతన మంగళవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో అశోక్ మాట్లాడుతూ ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న ఎంపీ మహేష్ కుమార్ ముఖ్యంగా పోలవరం నియోజకవర్గం లాంటి వెనుకబడిన ప్రాంతంలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్ష్యంతో ఎంపీ పనిచేస్తున్నారు. దీనిలో భాగంగా పోలవరం నియోజకవర్గం పరిధిలోని జీలుగుమిల్లి మండలంలో ఆయుధ కర్మాగారం ప్రాజెక్టు ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రాంత యువతకు ఉద్యోగావకాశాలు మెరుగుపరిచేందుకు ఎంపీ శక్తివంచ లేకుండా కృషి చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు ఏర్పాటు చేయడం వల్ల స్థానికంగా ఉన్న యువతకు 3000 వరకు ఉద్యోగ అవకాశాలు కల్పించే వీలుంది. ప్రతిపక్షాలు చెబుతున్నట్లు అటెండర్లు వాచ్మెన్ పోస్టులు కాకుండా విద్యార్హతకు తగిన ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. 2500 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో దాదాపు 1000 కోట్ల రూపాయల వర్కులు ఈ ప్రాంతంలోని వారికే ఇచ్చే అవకాశం ఉంది. భూములు ఇల్లు కోల్పోయే వారికి ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం న్యాయం చేస్తుంది.ఈ సమావేశంలో కార్యదర్శి కట్టం రాంబాబు, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి గొంది నాగేశ్వరావు, శాఖమూరి సంజీవులు,నూపా శ్రీరాములు, కురుమేళ్ళ సుధాకర్, కోటిపల్లి ముత్యాలరావు, పోసి పాల్గొన్నారు.



## జ్యుడీషియల్ రిమాండ్ కు నిందితుడు

చొప్పదండి **/నవంబర్ 19(జనం రిపోర్టర్):** గత శుక్రవారం రోజున రాత్రి సమయంలో గాలిపెల్లి కనకయ్యకు చెందిన బట్టల గోదామును కోడూరి శ్రీనివాస్ అను వ్యక్తి పెట్రోల్ పోసి నిప్పు అంటించడం జరిగింది.ఆ విషయమై గాలి పెల్లి కనుకయ్య తేదీ 16/11/2024 రోజున చొప్పదండి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. అలాగే అతనికి సుమారు ఐదు నుంచి ఆరు లక్షల వరకు నష్టం జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈమేరకు కోడూరు శ్రీనివాస్ మీద ఎఫ్ఆర్ రిజిస్టర్ చేసి మంగళవారం రోజున జ్యుడీషియల్ రిమాండ్ గురించి కోర్టుకు పంపించగా కోర్టు వారు నిందితుడికి 14 రోజుల రిమాండ్ విధించడం జరిగినట్లు ఎస్సై గజి. అనూష తెలిపారు.

## కాకుమానులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన తహసీల్దార్ - బి.వెంకటస్వామి



(కాకుమాను నవంబర్ 19 జనం రిపోర్టర్): మండల కేంద్రము కాకుమాను గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల తహసిల్దార్ బి. వెంకటస్వామి మంగళవారం తనిఖీ చేసినట్లు మండల వ్యవసాయాధికారి కె.కిరణ్మయి తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కొనుగోలు కేంద్రంలోని సిబ్బంది అయినా టెక్నికల్ అసిస్టెంట్ మరియు డేటా ఎంట్రీ ఆపరేటర్ లతో మాట్లాడుతూ ధాన్యం అమ్ముకోదలిచిన రైతులకు అందుబాటులో ఉంటూ సకాలంలో సేవలు అందించాలని తెలియజేశారు . కాకుమాను మండల పరిధిలోని వరి పండించే అన్ని గ్రామాలలోని రైతుసేవ కేంద్రాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఉన్నారనీ ధాన్యాన్ని ప్రభుత్వానికి అమ్ముకోదల్చిన రైతులు ధాన్యాన్ని బాగా ఆరబెట్టి 17 % లోపు తేమ ఉండేటట్లు చూసుకోవాలని తెలియచేశారు.సాధారణ రకము(కామన్) క్వింటా 2300/- రూ , 75 కేజీలకు గాను 1725 రూపాయలు మరియు గ్రేడ్ 'ఏ 'రకము క్వింటా 2320/- , 75 కేజీలకు 1740 రూపాయలు మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించింది అని రైతులకు తెలియజేశారు.ఒకవేళ రైతు గోన సంచులు కానీ హమాలీలు కానీ మరియు రవాణా కానీ ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం లెక్కల ప్రకారం ఆ పైకం నేరుగా రైతుల ఖాతాలోకి దాన్యం సొమ్ముతో సహా చెల్లించబడుతుంది అని తెలియజేసి ఉన్నారు .ఈ కార్యక్రమంలో పొన్నూరు సబ్ డివిజన్ ఏడిఏ వి. రామకోటేశ్వరి డి .ఆర్ .సి . ఏడిఏ సునీత, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ పి శ్వేతా కృష్ణప్రియ , సిహెచ్ అంజలి, డి. షణ్ముఖ క్షేత్రపాలి మరియు రైతులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు క్రీడా దుస్తులు అందజేత



వేటపాలెం **/నవంబర్ 19(జనం రిపోర్టర్):** విద్యార్థులు చదువుతోపాటు ఆట పాటలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్ ఐ మీసాల వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని పందిళ్లపల్లి జెడ్పి ఉన్నత పాఠశాల్లో స్టేట్ గేమ్స్ ఫెడరేషన్ నియోజకవర్గ స్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు హెచ్ఎం మెడబలిమి శేఖరరావు అధ్యక్షతన బహుమతులు అందజేశారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు క్రీడా దుస్తులు అందజేశారు. బహుమతులు, దుస్తులకు పరిశ సాయి వినయ్ గౌడ్, మదులూరి మహేంద్రనాథ్ రూ.25వేలు సమకూర్చారని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐఎం వెంకటేశ్వర్లు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. చదువుతో పాటు ఆటలకు కూడా ప్రాముఖ్యత ఇవ్వాలని చెప్పారు. అందుకు తగిన గ్రౌండ్, వాతావరణం, యువకులైన పిడిలు పాఠశాలలో ఉన్నారని అన్నారు. వీటిని ఉపయోగించుకొని విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చూపాలని కోరారు. ఇందుకోసం వినయ్ గౌడ్, మహేంద్ర నాథ్ వంటి యువకులు ఆర్థిక సహకారం అందించినదుకు అభినందించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు, రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసి ఛైర్మన్ చెరుకూరి రాంబాబు, పసుపులేటి సాయి, ఉదయ్, తేజ, లలిత్, పిడిలు కె నాగేశ్వరరావు, టి వెంకటేశ్వర్లు, స్టాఫ్ సెక్రటరీ బుద్ధి మోహనరావు, శివశంకర్, పంచాయితీ సెక్రటరీ తాటి మాల్యాద్రిరావు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి పోటీలు సత్తా చాటుకున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల విద్యార్థులు



మడకశిర **/నవంబర్ 19(జనం రిపోర్టర్):** రాష్ట్రస్థాయి పోటీలు అమరాపురం మండలం హలుక్కరు గ్రామంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు కడప జిల్లాలోని పులివెందుల తాలూకా లింగాల మండలం ఇప్పట్ల గ్రామంలో ఈనెల 15 నుంచి 18 వరకు మూడు రోజుల పాటు జోనల్ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు ఈ పోటీలో గురుకుల పాఠశాల విద్యార్థులు, డిస్కతో వి.ఎస్.స్వప్న ప్రథమస్థానం షాట్ పుట్ లో,ఎస్.కోవెల,ప్రథమ స్థానంలో గెలుపొందినట్లు.ప్రిన్సిపాల్,బి.ఎన్ పద్మావతి తెలిపారు.వైస్ ప్రిన్సిపల్ వీణమ్మ పి.డి.కే రాజు,పి.ఈ.టి.భాగ్యమ్మ మరియు కళాశాల సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు.

## పోగొట్టుకున్న ఫోన్లను బాధితులకు అందజేసిన ఎస్సై




అమరచింత వనపర్తి నవంబర్ 19 జనం రిపోర్టర్: వనపర్తి జిల్లా అమరచింత, మహబూబ్ నగర్ జిల్లా చిన్న చింతకుంట మండలాలకు చెందిన 11 మంది బాధితులు ఇటీవల తమ ఫోన్లను వివిధ కారణాలతో పోగొట్టుకున్నారు. ఈ నేపథ్యంలో అమరచింత ఎస్సై సురేష్ బాధితులు ఇచ్చిన దరఖాస్తులను సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ట్రెస్ చేసి మంగళవారం అమరచింత పోలీసు స్టేషన్ లో బాధితులకు అప్పజెప్పారు. చిన్నచింతకుంట మండలానికి చెందిన తెలుగు సీతన్న జి. కృపాకర్ అమరచింత మండలానికి చెందిన అనిరుద్, పరశురాములు, అఖిల్, కుమార్, అనిరుద్, నామాల లకృష్ణయ్య, నరేందర్ , రోజమ్మలకు వారు పోగొట్టుకున్న ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ ఫోన్ పోగొట్టుకున్న బాధితులు స్థానిక మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మీ సేవలో ఫిర్యాదు చేసిన తర్వాత ఫోను కనిపెట్టి బాధితులకు అప్పజెప్పడం మరింత సులువు అవుతుందని ఎస్ఐ తెలిపారు. ఇప్పటివరకు 107 దరఖాస్తులు రాగా వాటిలో 51 ఫోన్లు రికవరీ చేసి బాధ్యతలకు అందజేసినట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు.

## కాకుమానులో సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు



(కాకుమాను నవంబర్ 19 జనం రిపోర్టర్): మండల కేంద్రము కాకుమాను గ్రామంలో సమాచార హక్కు చట్టం గురించి అవగాహన సదస్సు నిర్వహించినట్లు మండల వ్యవసాయాధికారి కె.కిరణ్మయి మంగళవారం తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పొన్నూరు ఏడిఏ రామకోటిశ్వరి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం కేంద్ర ప్రభుత్వం ద్వారా 2005 సంవత్సరం నుంచి అమలులోకి వచ్చినట్లు తెలియజేశారు. ఈ చట్టం ద్వారా ప్రభుత్వం నుండి జరుగుతున్న ప్రతి కార్యక్రమము యొక్క వివరాలు మరియు ప్రభుత్వ కార్యాలయానికి సంబంధించి ఏ సమాచారం అయినా పౌరులు పొందవచ్చని తెలియజేశారు. ఈ సమాచార హక్కు చట్టం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నియమించబడినటువంటి కమిషనర్ల ద్వారా పర్యవేక్షించబడుతుందని తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి కె. కిరణ్మయి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ద్వారా పౌరులు కోరిన సమాచారం 30 రోజులలోపు సంబంధిత అధికారులు అందించవలసిన అవసరం ఉన్నదని తెలియజేశారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలోనూ ఆ కార్యాలయానికి సంబంధించిన ఉద్యోగుల వివరాలు మరియు ఆ కార్యాలయం ద్వారా అందించే పథకాలు మొదలైన వాటితో కూడిన సమాచారం ఉండే వివరాలు 4.1 ద్వారా తెలుసుకోవచ్చని అన్నారు. సంబంధిత అధికారులు 30 రోజుల లోపు సమాచారం అందించలేకపోయినట్లైతే అప్పిలేట్ అధికారి అప్పిలేట్ అథారిటీకి ఫిర్యాదు చేయటం ద్వారా సరియైన సమాచారంను పౌరులు పొందవచ్చని తెలియజేశారు. స్థానిక మండల తహశీల్దార్ బి. వెంకటస్వామి మాట్లాడుతూ అందరూ ఈ సమాచార హక్కు చట్టం ను సద్వినియోగం చేసుకోవాలని తెలియచేశారు.ఈ కార్యక్రమం లో వి ఎ ఎ శ్వేత క్రిష్ణప్రియ, అంజలి మరియు ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాడులో ప్రపంచ మరుగుదొడ్ల అవగాహన ర్యాలీ



(కాకుమాను నవంబర్ 19 జనం రిపోర్టర్): ప్రత్తిపాడు మండల పరిధిలోని తుమ్మలపాలెం గ్రామపంచాయతీ పరిధిలో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులతో మరియు గ్రామ ప్రజలు సచివాల సిబ్బందిలతో గ్రామంలో మంగళవారం ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ ర్యాలీలో గ్రామ సర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శి వార్డు సభ్యులు హాజరైనారు

## ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు



నార్పల నవంబర్ 19 జనం రిపోర్టర్: మండల కేంద్రంలోని గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిని జీవన ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థిని ముగ్గుల పోటీలు నిర్వహించారు, ముగ్గుల పోటీలు ఇందిరమ్మ, మరియు సత్యసాయి విద్యామనులు, డి మౌనిక , జి ప్రసన్న , చైతన్య,- చందన, పి లక్ష్మి, విద్యార్థులకు గ్రంథాలయాల ప్రాధాన్యత, పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ,కె విల్సన్ ప్రసాద్, శ్రీరాములు, భాష, మనోజ్, గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### ఆయుధ కర్మాగారం వల్ల యువతకి

## ఉద్యోగ అవకాశాలు ఎంపిటిసి నాలీ శ్రీను




జీలుగుమిల్లి /నవంబర్ 19 జనం రిపోర్టర్: ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం పి అంకంపాలెం ఎంపీటీసీ నాలి శ్రీను ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న ఎంపీ పోలవరం నియోజకవర్గం పరిధిలోని జీలుగుమిల్లి మండలంలో ఆయుధ కర్మాగారం ప్రాజెక్టు ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రాంత యువతకు ఉద్యోగావకాశాలు మెరుగుపరిచేందుకు ఎంపీ శక్తివంచ లేకుండా కృషి చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు ఏర్పాటు చేయడం వల్ల స్థానికంగా ఉన్న యువతకు 3000 వరకు ఉద్యోగ అవకాశాలు కల్పించే వీలుంది. విద్యార్హతకు తగిన ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. 2500 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో దాదాపు 1000 కోట్ల రూపాయల వర్కులు ఈ ప్రాంతంలోని వారికే ఇచ్చే అవకాశం ఉంది. భూములు ఇల్లు కోల్పోయే వారికి ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం న్యాయం చేస్తుంది. ఆయన అన్నారు. ఎంపి పుట్ట మహేష్ కుమార్ యువతకి జాబ్ మేళా నిర్వహించి దాదాపు 800 మందికి ఉద్యోగా అవకాశాలు కల్పించారని ఆయన అన్నారు పామాయిల్ రైతులకు పొగాకు రైతులకు కేంద్ర మంత్రులతో మాట్లాడి గిట్టుబాటు ధర కల్పించిన పుట్ట మహేష్ కుమార్ కి జీలుగుమిల్లి మండల ప్రజలందరూ కూడా ఆయుధ కర్మకారానికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నాలి శ్రీను ఎంపీటీసీ. పూసం ఉదయ్ కుమార్, టిడిపి మండల అధ్యక్షులు సుంకవల్లి సాయి కృష్ణ, మొడియం వెంకన్న బాబు, కూటమి నాయకులు పాల్గొన్నారు,

## ప్రతి రైతు పంటల భీమా పథకం నమోదు చేసుకోవాలి



పొన్నూరు నవంబర్ 19. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు మండలంలో ములుకుదురు, మాచవరం గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు ఐ. సునీత పాల్గొని దాల్వా సాగులో అపరాల యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. వరి కోత జరిగే సమయంలో అన్ని గ్రామాలలో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు గురించి వడ్లు ధాన్యం కొనుగోలు కేంద్రంలో అమ్మదలచినపుడు రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.స్థానిక సహాయ వ్యవసాయ సంచాలకులు వీ. రామకోటేశ్వరి మాట్లాడుతూ దాల్వా సాగులో రైతులు స్వంతగా పంటల భీమా నమోదు చేయించుకోవాలని తెలిపారు.. రైతులు నామమాత్రపు ప్రీమియం చెల్లించి వారు పండించే పంటలకు పంట నమోదు చేసుకోవాలని తెలియజేశారు. పశు సంవర్ధక శాఖ అధికారిఏ శైలజ డాక్టర్ మాట్లాడుతూ పెయ్యదూడ పుట్టుటకు అవసరమైన వీర్యం అందుబాటులో ఉందని రైతులువినియోగించుకోవాలని తెలియజేశారు. అలాగే త్వరలో పశుసంవర్ధక శాఖ నుండి పశుగణన మొదలవుతుందని ప్రతి ఒక్కరు వారి దగ్గర ఉన్న పశువులని నమోదు చేసుకోవాలని తెలిపారు. ఖరీఫ్ లో పండిన వరి బిపిటి 5204, ఇతర సన్నరకం వడ్లు గ్రేడు ఏ క్రింద 75 కేజీలు 1740 /- బి గ్రేడ్ క్రింద 75 కేజీలు 1725 రూపాయలు రైతుల అమ్ముకోవచ్చని స్థానిక మండల వ్యవసాయ అధికారి డేగల వెంకట్రామయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ములుకుదురు రైతు సేవ కేంద్రం సిబ్బంది రైతులు వారు పాల్గొన్నారు.

## బాల్టిక్ సముద్రంలో దెబ్బతిన్న అండర్‌సీ కేబుళ్లు..!



ఇంటర్నెట్‌డెస్క్: బాల్టిక్ సముద్ర గర్భంలో రెండు కీలక ఇంటర్నెట్ కేబుల్స్ దెబ్బతిన్నాయి. ఈ విషయాన్ని స్థానిక టెలికమ్యూనికేషన్స్ కంపెనీలు గుర్తించాయి. రష్యా దళాలు ఈ పనికి పాల్పడి ఉంటాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. లిథువేనియా-స్వీడన్ మధ్య సముద్ర గర్భ ఇంటర్నెట్ కేబుల్ ఆదివారం ఉదయం దెబ్బతింది. ఈ విషయాన్ని టెలియా లిథువేనియా సంస్థ వెల్లడించింది. ఈ తీగ తెగిపోవడంతో ఇంటర్నెట్ ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడినట్లు వెల్లడించింది. "ఈ అంతరాయం పరికరాలు పాడైపోవడంతో ఏర్పడింది కాదు. కేబుల్ దెబ్బతినడం వల్ల తలెత్తింది" అని కంపెనీ ప్రతినిధి పేర్కొన్నారు. ఇక ఫిన్లాండ్-జర్మనీ మధ్య ఇంటర్నెట్ కేబుల్ కూడా దెబ్బతింది. ఫిన్లాండ్‌కు చెందిన సినియా సంస్థ ఈ విషయాన్ని సోమవారం ధ్రువీకరించిది. ఈ ఘటనపై తాము దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొంది. నష్టం తీవ్రతను మాత్రం చెప్పలేకపోయింది. తమ దేశం నుంచి మధ్య ఐరోపా ప్రాంతాన్ని అనుసంధానించే ఏకైక కేబుల్ అదేనని పేర్కొంది. ఫిన్లాండ్, స్వీడన్‌లు యుద్ధం వేళ పౌరులు తమను తాము ఎలా కాపాడుకోవాలి అంటూ లక్షల కొద్దీ బుక్‌లెట్లను ముద్రించిపంపిణీ చేసిన వేళే ఈ ఘటనలు చోటు చేసుకోవడం గమనార్హం. ఈ రెండు దేశాలు గత రెండేళ్ల క్రితం నాటో కూటమిలో సభ్యత్వం తీసుకొన్నాయి. తాజాగా దెబ్బతిన్న రెండు కేబుళ్ల మధ్య 60-65 మైళ్ల దూరం ఉంటుంది. సముద్ర గర్భ కేబుళ్లు ఉన్న ప్రదేశాల్లో రష్యా దళాలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు ఇటీవలే అమెరికా హెచ్చరికలు జారీ చేసింది. ఉక్రెయిన్‌తో యుద్ధం తీవ్రమైన వేళ మాస్కో దళాలు వీటిని దెబ్బతీయడానికి మరింత తీవ్రంగా ప్రయత్నిస్తాయని అనుమానం వ్యక్తం చేసింది.

## కాంగ్రెస్ సంబరాలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు



హైదరాబాద్: కాంగ్రెస్ సంబరాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని మల్కాజ్‌గిరి భాజపా ఎంపీ ఈటల రాజేందర్ ఎద్దేవా చేశారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "కాంగ్రెస్ అబద్ధాల పునాదుల మీద రేవంత్‌రెడ్డి పాలన కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని ప్రజలు చర్చించుకుంటున్నారు. గత ప్రభుత్వం ముచ్చర్లలో ఫార్మాసిటీకోసం 19వేల ఎకరాలు భూ సేకరణ చేసేందుకు ప్రయత్నించింది. ఫార్మాసిటీలను రద్దు చేస్తాని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపర్చారు. ఫోర్త్ సిటీకోసం 30వేల ఎకరాలు అంటున్నారు. ఫోర్త్ సిటీ కోసం రైతుల పొట్ట కొడుతున్నారు. ఫార్మా సిటీ రద్దు అన్నారు.. కొడంగల్‌లో ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారు. లగచర్లలో మా మీద దాడి జరగలేదని కలెక్టరే చెబుతున్నారు. అయినా, రైతులను నానా హింసలకు గురి చేస్తున్నారు. ఎనిమిది నెలలుగా నిరసన తెలుపుతున్న వారిని గుర్తించి పోలీసులు వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారు. లగచర్ల రైతులు నక్సలైట్లా? వాళ్లేమైనా సంఘ విద్రోహ శక్తులా? నర్మదా, సబర్మతి నదుల్లాగే మూసీ అభివృద్ధి జరగాలి.. అందుకు స్పష్టమైన ప్రణాళిక ఉండాలి. మూసీ ఇరువైపులా ఇళ్లను కూల్చి భూములను రియల్ ఎస్టేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నం జరుగుతోంది. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఇచ్చిన హామీలు నెరుపుతున్నాయా? అనేది ముఖ్యమంత్రే చెప్పాలి. ప్రధాని మోదీని విమర్శించే స్థాయి సీఎంకు ఉందా? రైతులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? మీ మేనిఫెస్టో ఏమయ్యింది? మహిళలు, రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? ఆర్టీసీ కార్మికులకు పీఆర్‌సీ ఇస్తామన్నారు.. ఇచ్చారా?రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక అత్యధికంగా ఆత్మహత్యలు చేసుకుంటున్నది ఆటో డ్రైవర్లు. బెల్టు షాపులు రద్దు చేస్తామన్నారు ఏమైంది? రాష్ట్రంలో లిక్కర్ ఏరులై పారుతోంది. రాష్ట్ర ప్రజలకు ఏమిచ్చారని సంబరాలు చేసుకుంటున్నారు?" అని ఈటల రాజేందర్ ప్రశ్నించారు.

## భారత్‌లో పుతిన్ పర్యటన.. త్వరలో షెడ్యూల్ ఖరారు..



**న్యూఢిల్లీ,:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ త్వరలో భారత్ సందర్శిస్తారని క్రెమ్లిన్ ఈ రోజు తెలిపింది. మాస్కో-న్యూఢిల్లీలు షెడ్యూల్ ఖరారు చేసేందుకు పనిచేస్తున్నట్లు వెల్లడించింది. పుతిన్ తన పర్యటనలో ప్రధాని నరేంద్రమోడీని కలవనున్నారు. అక్టోబర్ చివరలో బ్రిక్స్ సదస్సులో ఇరువురు నేతలు కలిశారు. ఈ పర్యటన సందర్భంగా పుతిన్‌ని భారత్‌లో పర్యటించాల్సిందిగా ప్రధాని మోడీ ఆహ్వానం పంపారు. రష్యా-ఉక్రెయిన్ సమస్యని ప్రస్తావిస్తూ.. శాంతియుత పరిష్కారాన్ని భారత్ విశ్వసిస్తుందని మోడీ పుతిన్‌కి తెలియజేశారు. "రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో తాము అన్ని వర్గాలతో టచ్‌లో ఉన్నాము. అన్ని వివాదాలను చర్చలతో పరిష్కరించుకోవాలనేది మా వైఖరి. వివాదానికి శాంతియుత పరిష్కారాలను మేము విశ్వసిస్తున్నాము. శాంతిని నెలకొల్పడానికి భారత్ ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుంది" అని ప్రధాని మోడీ అన్నారు. ఈ ఏడాది ప్రధానిగా మూడోసారి నరేంద్రమోడీ బాధ్యతలు చేపట్టిన తర్వాత రష్యా, ఉక్రెయిన్‌లో సందర్శించారు. ప్రధాని మోడీ జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ శాంతి ప్రణాళికను మాస్కోకి పంపారు. అక్కడ పుతిన్‌తో దోవల్ సమావేశమయ్యారు. పుతిన్ భారత పర్యటనలో ఉక్రెయిన్ యుద్ధంలో శాంతి ప్రణాళిక ప్రముఖంగా ఉండే అవకాశం కనిపిస్తోంది.

## వైఎస్ అవినాష్ రెడ్డికి సుప్రీంకోర్టు నోటీసులు..!



### వివేకా కేసులో కీలక పరిణామం..

**అమరావతి,:** ఏపీలో తీవ్ర సంచలనం రేపిన మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఇవాళ మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది.ఆయనతో పాటు మరో నిందితుడు దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి కుమారుడు చైతన్య రెడ్డికి కూడా నోటీసులు పంపింది. వివేకా కుమార్తె సునీతారెడ్డి దాఖలు చేసిన పిటిషన్ పై విచారణలో భాగంగా సుప్రీంకోర్టు ఈ నోటీసులు ఇచ్చింది. వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సీబీఐ అరెస్టు చేసిన నిందితులు జైల్లో ఉన్నారు. వీరిని నిందితుల్లో ఒకరైన అవినాష్ రెడ్డికి ప్రధాన అనుచరుడైన మరో నిందితుడు దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి కుమారుడు, డాక్టర్ చైతన్యరెడ్డి జైలుకు వెళ్లి అప్రూవర్ గా మారిన దస్తగిరిని బెదిరించినట్లు ఆరోపణలు వచ్చాయి. వీటి ఆధారంగా అవినాష్ రెడ్డికి గతంలో మంజూరు చేసిన ముందస్తు బెయిల్ రద్దు చేయాలంటూ వివేకా కుమార్తె సునీతారెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సుప్రీంకోర్టు ఇవాళ స్పందించి నోటీసులు పంపింది. వైఎస్ అవినాష్ రెడ్డికి గతంలో బెయిల్ ఇచ్చిన సందర్భంగా హైకోర్టు పలు షరతులు విధించింది. ఇందులో సీబీఐ దర్యాప్తును ప్రభావితం చేయకూడదని, సాక్షుల్ని బెదిరించకూడదని కూడా ఇచ్చారు. వీటిని అవినాష్ రెడ్డి సహా ఇతర నిందితులు ఉల్లంఘించారంటూ వివేకా కుమార్తె సునీతారెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టులోని సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా బెంచ్.. వీటిపై వివరణ ఇవ్వాలంటూ అవినాష్ రెడ్డితో పాటు జైలుకు వెళ్లి నిందితుల్ని బెదిరించిన ఆరోపలు ఎదుర్కొంటున్న చైతన్య రెడ్డికి నోటీసులు ఇచ్చింది. తదుపరి విచారణ మార్చి 3కు వాయిదా వేసింది.

# 'కల్తీ' సర్వాంతర్యామి




బతకటానికి తిండి తింటాం మనం. కానీ, తింటే బతకలేమని తెలుస్తోంది నేడు. ఇందుగలదు.. అందు లేదన్న సందేహం వలదు.. అన్న చందంగా నేడు ఆహార పదార్థాల్లో కల్తీ, నకిలీలతో ప్రజారోగ్యం దెబ్బతింటోంది. బ్రాండెడ్లను పోలిన విధంగా నకిలీలను తయారు చేస్తున్నారు. కల్తీ వస్తువులతో చేసిన ఆహారాన్ని అంటగడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో ఆహార కల్తీ తీవ్రమైంది. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలోని టాస్కోర్స్ బృందం, టాస్కోర్స్ పోలీసులు ఇటీవల దాదాపు 500ల చోట్ల తనిఖీలు చేయగా, 90శాతం కేంద్రాల్లో కల్తీలు బయటపడటమే అందుకు నిదర్శనం. దాంతో భాగ్యనగరవాసులు బయట తినాలంటే వణికిపోతున్నారు. వరుసగా దాడులు చేస్తున్నప్పటికీ కొందరు యజమానులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోన్నారు. కుళ్లిన మాంసం, కూరగాయలను వంటలకు ఉపయోగిస్తూ ప్రజారోగ్యాన్ని పణంగా పెడుతున్నారు. ఆహార కల్తీని, నకిలీల తయారీని అరికట్టాల్సిన ఆహార ప్రమాణాల పరిరక్షణ శాఖలో సిబ్బంది కొరత కూడా కల్తీ కేటుగాళ్లకు కలిసివస్తోంది. యాజమాన్యాలతో కుమ్మక్కయిన కొందరు అధికారులు ప్రయోగశాల నివేదికలను తొక్కిపెడుతున్నారనే విమర్శలొ స్తున్నాయి. హైదరాబాద్లోనే దాదాపు 70 వేలకు పైగా ఆహార విక్రయ కేంద్రాలుంటాయని అంచనా. ఇవి కాకుండా చిరుతిళ్లు అమ్మే తోపుడు బండ్లు, ఫుడ్ట్రక్లు మరో 20 వేల వరకు ఉంటాయని సమాచారం. అధికారికంగా జీహెచ్ఎంసీ పరిధిలోని ఆహార భద్రతాధికారులు (ఎఫ్ఎస్వో)ఈ ఏడాదిలో ఇప్పటివరకు జారీ చేసిన లైసెన్సులు 16,274 మాత్రమే కావడం గమనార్హం. దాదాపు కోటిన్నర జనాభా, సుమారు 90 వేల ఆహార విక్రయ కేంద్రాలున్న గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉన్నది కేవలం 21 మంది ఎఫ్ఎస్వోలు మాత్రమే. క్రమపద్ధతిలో హొటళ్ల తనిఖీ చేపడితే అన్నింటినీ తనిఖీ చేయడానికి వీరికి ఏండ్లు పట్టవచ్చు. రాష్ట్ర ఆహార పరిరక్షణ విభాగంలో మొత్తం 62 సర్కిళ్ల పరిధిలో లక్షల సంఖ్యలో ఉన్న ఆహార కేంద్రాల తనిఖీకి ఉన్న అధికారుల సంఖ్య 76 మాత్రమే కావడం గమనార్హం. 'కల్తీకి కాదేదీ అనర్హం' అన్నట్టు ప్రస్తుతం మన నిత్యావసర వస్తువులన్నీ 'కల్తీ'మయమే. పండ్లు, పాలు, నూనెలు, కూరగాయలు ఇలా చెబుతూ పోతే సమస్త ఆహార ఉత్పత్తుల్లో కల్తీ కాని పదార్థాలు వేళ్లమీద లెక్కబెట్టే అన్ని కూడా లేవు. ఏది కొనాలో, ఏది తినాలో, ఏది మంచిదో, ఏది చెడ్డదో నిర్ధారించుకోలేని స్థితికి నెట్టివేయబడ్డాం. నిత్యం బిర్యానీలోనో.. కూరల్లోనో.. కప్పలు, బల్లులు, బొద్దింకలు వచ్చాయంటూ జీహెచ్ఎంసీకి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. కల్తీ మాయాబజారులో డబ్బులిచ్చి మరీ రోగాలను కొని తెచ్చుకుంటున్నాము. అనారోగ్యాలతో దవాఖానాల పాలైతే అక్కడిచ్చే మందులను కూడా అనుమానించక తప్పని ప్రపంచంలో బతుకుతున్నాం. వీటిపై చర్యలు తీసుకుని ప్రజారోగ్యానికి భద్రత కల్పించాల్సిన ప్రభుత్వాలకు ఇది కనీస సమస్యగా కూడా కనపడకపోవడం వైచిత్రి. తూతూ మంత్రంగా ఏడాదికి ఒకసారి తనిఖీలు చేస్తే ఫలితం శూన్యం. పైపెచ్చు కల్తీ నిరోధక వ్యవస్థ బలహీనత, సిబ్బంది కొరతను గమనించి, ఇది 'మూడు పువ్వులు ముప్ఫయి ఆరు కాయలు'గా వర్ధిల్లుతున్నది. కల్తీ ఆహార పదార్థాలపై పర్యవేక్షణ చేసేందుకు ఫుడ్ ఇన్స్పెక్టర్ల ఉద్యోగాలను నింపాలని హైకోర్టు ఆదేశించి ఏండ్లు గడుస్తుంటే కొత్తగా పదిహేడు మంది ఫుడ్ సేఫ్టీ అధికారులను ఈ ప్రభుత్వం నియమించింది. ప్రతి ఐదువందల మంది జనాభాకు ఒక ఫుడ్ సేఫ్టీ అధికారిని నియమిస్తామని సర్కార్ ప్రకటించడం సంతోషమే. కానీ, అది ఆచరణ రూపం దాల్చకపోతే మాత్రం మార్పేమి ఉండదు. అసలు కల్తీ మాఫీయాను అడ్డుకోవడానికి ప్రభుత్వానికి ఉన్న అడ్డంకులేమిటి? ప్రజల ప్రాణాలను హరిస్తున్న ఈ మాఫియాపై చర్యలకెందుకు ఉపక్రమించడం లేదు. ప్రజల ప్రాణాలకంటే ముఖ్యమైన ప్రయోజనాలు పాలకులకేమైనా ఉన్నాయా? అన్న అనేక సందేహాలు కలుగుతున్నాయి. గతంలో వినియోగదారుల ఫోరమ్ వంటివి కల్తీ వ్యాపారుల గుండెల్లో రైళ్లు పరుగెత్తేలా చట్టాల కొరడా ఝుళిపించేవి. నేడా వ్యవస్థను ఎందుకు నిర్వీర్యమైంది? 'కల్తీ' సర్వాంతర్యామి అయి అన్ని వ్యవస్థలను కలుషితం చేస్తోంది. ఈ వ్యాపార సామ్రాజ్యాన్ని పెకిలించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. కానీ, రాజకీయాలు అంతకంటే కల్తీగా మారిపోయాయి. చెప్పేదొకటి చేసేదొకటిగా, బయటకొకటి, లోనొకటిగా మా రింది. సేవ అనేది మారి స్వాహా మొదలైంది. ఈ కల్తీల నుండి సమాజాన్ని కాపాడాల్సిన బాధ్యతను విస్మరిస్తే ఈ ప్రభుత్వాలను కదిలించాల్సింది చైతన్యవంతమైన ప్రజలే.



# చేనేత పరిశ్రమకు దక్కని ప్రోత్సాహం!




తెలంగాణ వస్త్ర పరిశ్రమ ప్రపంచ పోటీ మార్కెట్‌ను తట్టుకోలేని స్థితిలో ఉంది. దీనివల్ల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించక నిరుద్యోగ సమస్య పెరుగుతోంది. తెలంగాణ ఏర్పడ్డ పదేళ్ల కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలసీలు, ప్రోత్సాహకాలు లేకపోవడమే ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రకటనలు, ప్రచారాలు.. పేరు గొప్ప ఊరు దిబ్బ అనడంలో అతియోశక్తి లేదు. వరంగల్ జిల్లా కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు, సిరిసిల్ల పవర్ లూమ్ పరిశ్రమలే ఇందుకు నిదర్శనం. గత పాలనలో చేనేత, జౌళిశాఖ, పరిశ్రమల శాఖ మంత్రిగా, సిరిసిల్ల ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన కేటీఆర్ హంగులు, ఆర్భాటాలు, చేసిన ప్రకటనలు, శంకుస్థాపనలు.. ఆ తర్వాత ఫలితాలు ఇవ్వలేక పోయాయి.

### పేరు గొప్ప ఊరు దిబ్బగా..

2017లో వరంగల్ జిల్లా గీసుకొండ, సంగెం మండలంలో 1219 ఎకరాల్లో అట్టహాసంగా కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కుకు గత గులాబీ సర్కారు శంకుస్థాపన చేసింది. రూ.11, 586 కోట్ల పెట్టుబడులతో లక్షా 13 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యం కాగా..ఏడేళ్ల కాలంలో వంద మంది స్థానికులకు కూడా ఉద్యోగాలు రాలేకపోయాయి. గణేషాయ ఇకో పిట్ కంపెనీ రెండు యూనిట్లు ఏర్పాటు చేసినప్పటికీ స్థానికులకు పెద్దగా ప్రయోజనం కలగలేదు. గత ప్రభుత్వ హయాంలో 22 కంపెనీలు రూ.3, 400 కోట్ల పెట్టుబడులతో 23 వేల 800 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు పభుత్వంతో ఒప్పందం చేసుకున్నప్పటికీ, కార్యాచరణలో వాటిని చూపలేక పోయాయి. వరంగల్ ఉమ్మడి జిల్లాలో భారీగా పత్తి ఉత్పత్తి, రైలు మార్గం ఉన్నప్పటికీ పరిశ్రమలు ఏర్పాటు కాలేదు. గత ప్రభుత్వం ఎప్పటి కప్పుడు ఆయా కంపెనీల ప్రతినిధులతో సంప్రదింపులు జరిపి ప్రోత్సహకాలు కల్పిస్తే పరిశ్రమలు ఏర్పాటయ్యే అవకాశాలుండేవి. కానీ ఆ దిశగా చర్యలు చేపట్టలేదనేది దీని ద్వారా స్పష్టమవుతుంది.

### సిరిసిల్లలో కేటీఆర్ వైఫల్యం..

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభం దేశవ్యాప్త చర్చగా మారింది. ఆధునిక యంత్రాల ఏర్పాటు చేయలేక, ప్రపంచ పోటీని ఎదుర్కోలేక పోవడంతో ఇక్కడి వస్త్ర పరిశ్రమ, అందులోని కార్మికులు ప్రభుత్వంపైనే ఆధారపడాల్సి వస్తోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ చీరల ఉత్పత్తి పేరుతో పది మంది పెట్టుబడి దారుల కోసం కార్మికులకు తాత్కాలిక ఉపాధి ఉపశమన చర్యలు చేపట్టినా, పవర్‌లూమ్ పరిశ్రమ అభివృద్ధి దిశగా ముందుకు సాగలేదు. ఉమ్మడి రాష్ట్రంలో 2004లో సిరిసిల్లలో ఏర్పాటైన టెక్స్‌టైల్ పార్కును స్వరాష్ట్రంలో విస్తరించ లేకపోయింది. 235 ప్లాంట్ల ప్రారంభంలో 111 యూనిట్లు ఏర్పాటు చేయగా, అవి కాస్తా 30 యూనిట్లకు తగ్గాయి. ఈ యూనిట్లు కూడా ప్రస్తుతం మూతపడ్డాయి. ప్రస్తుత పోటీ మార్కెట్‌కు అనుగుణంగా ఇక్కడి పారిశ్రామికులు ఉత్పత్తి చేయకపోవడమే టెక్స్‌టైల్ యూనిట్ల మూసివేతకు కారణంగా చెప్పవచ్చు. నీటి సౌకర్యం లేక పోవడం, ఎస్టీపీ ప్లాంటు నిర్మించక పోవడంతో ప్రాసెసింగ్, డైయింగ్ యూనిట్లు ఏర్పాటు కాలేక పోయాయి. వర్కర్ టూ ఓనర్ పథకం కింద షెడ్ల నిర్మాణం చేపట్టినా, ఈ పథకం ముందుకు సాగలేకపోయింది. 2017-18లో ముంబాయికి చెందిన ప్రముఖ కంపెనీ సిరిసిల్లలో రూ. 1250 కోట్లతో స్పిన్నింగ్ మిల్, డైయింగ్, ప్రాసెసింగ్, క్లాత్ ప్రొడక్షన్, సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు ముందుకొస్తే అప్పటి మంత్రి కేటీఆర్ విముఖత చూపడం వల్ల ఆ పరిశ్రమ సూరత్‌కు తరలి వెళ్లింది. ఒకవేళ ఈ పరిశ్రమ ఇక్కడ ఏర్పాటైతే సిరిసిల్ల కార్మికులకు ఉపాధి లభించేది. ఇక సిరిసిల్ల అపెరల్ పార్కులో గతంలో ఏర్పాటైన గోకుల్ దాస్ కంపెనీ లోదుస్తుల తయారీ కేంద్రం విస్తరణకు నోచుకోలేకపోయింది. రెండు వేల మందికి పైగా ఉపాధి కల్పించే ఈ కంపెనీ ప్రస్తుతం సుమారు 500 మంది మహిళలు మాత్రమే పరిమితమైంది.

### రేవంత్ సర్కారుపై ఆశలు..

వరంగల్ జిల్లాలోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో పరిశ్రమల ఏర్పాటుపై స్థానికుల్లో ఆశలు చిగురిస్తున్నా యి. ఇప్పటికే ఇక్కడి నిర్వాసితులకు ఇండ్లు మంజూరు చేసిన రేవంత్ సర్కారు..పెట్టుబడి దారులకు ప్రోత్సహకా లు ఇచ్చే దిశగా అడుగులు వేస్తుంది. వరంగల్‌ను రెండో రాజధానిగా అభివృద్ధి చేస్తామని ప్రకటించిన సీఎం.. ఇంటర్నే షనల్ ఏయిర్‌పోర్ట్ ఏర్పాటుకు చర్యలు ముమ్మరం చేశారు. దక్షణ కొరియా పర్యటనలో వరంగల్ కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులకు పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించారు. దీంతో పాటు పరిశ్రమల ఏర్పా టుకు టాస్క్ కమిటీ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఇతర రాష్ట్రాలు, వివిధ దేశాల్లోని వస్త్ర పరిశ్రమపై అధ్య యనం చేసేలా సంబంధిత ఉన్నతాధికారులను ఆదేశాలకు ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు ఇండియన్ ఇన్సిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీని ప్రారంభించిన సర్కారు డిప్ల మా విద్యార్థులకు అంతర్జాతీయ శిక్షణ అందిస్తున్నారు.. సిరిసిల్ల టెక్స్‌టైల్ పరిశ్రమ విస్తరణ, కార్మికులకు మెరుగైన ఉపాధి దిశగా చర్యలు చేపట్టింది. ఇందుకై ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతీపైసా వృథాకాకుండా ప్రయోజనాలు చే కూర్చేలా కార్యచరణతో ముందుకు సాగుతుంది. సిరిసిల్ల కార్మికులకు ఉపాధి కల్పించే స్వయం సంఘాల మహిళల చీరల ఉత్పత్తికి అత్యాధునిక టీఎఫ్‌వోయార్న్‌ను ఉపయోగించనుంది. దీనిద్వారా నాణ్యమైన చీరలు తయారౌతాయి.

# ట్రాఫిక్ రూల్స్ పాటించాలి!



శాస్త్రసాంకేతిక రంగాల్లో వచ్చిన ఇంటర్‌నెట్ విప్లవాత్మక మార్పుల వల్ల ప్రపంచపు అన్ని దిక్కులా "వేగం" సంతరించుకుంది. అదే నేటి యువతకు తారక మంత్రం అయ్యింది. ఉదయం నుంచి రాత్రి వరకు ఆఫీస్‌కు వెళ్లాలనో, కాలేజ్‌కు వెళ్లాలనో, మీటింగ్‌కు హాజరు కావాలనో గమ్యాన్ని తొందరగా చేరుకోవాలనే తాపత్రయంలో సరిగ్గా లేని రహాదారుల గుండా వాహనాలను అదుపు చేయలేని వేగంతో నడుపుతున్నారు. కొన్ని సందర్భాల్లో హెల్మెట్ ధరించకపోవటం, సీటు బెల్టులు వాడకపోవడం వంటి తప్పిదాల వల్ల ప్రతిరోజు ఎన్నో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. కొన్ని వేల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. అయితే, ఈ ప్రమాదాల్లో ఏమాత్రం సంబం ధం లేని సామాన్య ప్రజలు విగత జీవులుగా మిగులుతున్నారు.

### ఈ ప్రమాదాలను అరికట్టడానికి..

"వేగం కంటే ప్రాణం ముఖ్యం", "హెల్మెట్ ధరిద్దాం రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం" వంటి కొటేషన్లు వాల్‌పై రాతలుగా కాకుండా మన బాధ్యత తాలుకూ ప్రతిబింబాలైతే రోడ్లపై నెత్తుటి మరకలు కనిపించవు. రోడ్లపై దారుణమైన ప్రమా దాలు జరగడానికి అదుపు చేయ లేని వేగంతో వాహనంను నడపడంతో పాటు, రద్దీ ప్రదేశాల్లో రోడ్ల విస్తరణ లేకపోవడం, పార్కింగ్‌కు స్థలం కేటాయించకపోవడం, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహనను పెంచే ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించకపోవడం, రోడ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు, నిర్వహణ సరిగా లేకపోవడం వంటి తదితర అంశాలను కొన్ని ప్రమాదాలకు కారణాలుగా మనం చెప్పవచ్చు. మద్యం, డ్రగ్స్ మత్తు లో ప్రయాణం తోటి ప్రయాణికులకు కూడా ఎన్నో సమస్యలను సృష్టిస్తుంది. ట్రాఫిక్, పోలీసు వ్యవస్థ సిబ్బంది చాలా వరకు రోడ్డుప్రమాదాలను అరికట్టడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఇంకా మెరుగైన వ్యవస్థలు, ప్రమాదాల నివారణ కార్యక్రమాలు అవసరం. ప్రభుత్వాలు, ప్రజలు పరస్పర సహకారంతో ఈ ప్రమాదాలను అరికట్టాలి. పాఠశాలల్లో, కళాశాలల్లో విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు రోడ్డు ప్రమాదాల నివారణపై ఎన్నో వినూత్న అవగాహన సదస్సులను ఏర్పాటు చేయాలి. పిల్లలకు వాహనాలను ఇచ్చే సందర్భంలో కూడా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

### మంచి రవాణా మార్గాలే..

ఇక ఏదైనా ప్రమాదం జరిగితే సామాన్య ప్రజల స్పందన తమ ఫోన్ కెమెరా ద్వారా రికార్డ్ చేయడంలోనే బిజీ అవుతోంది తప్ప తక్షణ సాయం విషయంలో మానవత్వం ప్రదర్శించడంలో కనిపించడంలేదు. ఇలాంటి సందర్భాల్లో బాధితులను ఆదు కున్న వ్యక్తులకు కూడా పోలీసులు, డాక్టర్లు సతాయించకుండా సహకరించాలి. సామాజికంగా తోటి మనుషులకు సాయపడే వ్యక్తులను ప్రభుత్వాలు, మీడియా వారు, స్వచ్ఛంద సంస్థలు అభినందించాలి. గ్రామాలే మన దేశానికి పట్టు కొమ్మలు అన్న మహాత్ముడి మాటలను మనం మరచిపోవడం ఆందోళనకరం. మంచి రవాణా మార్గాలే ఆధునికంగా మనం ఆర్థికంగా, సామాజికంగా, నాగరికంగా ఎదగడానికి దారులుగా నిలుస్తాయి. నేడు అభివృద్ధి చెం దిన దేశాలను మనం గమనించినట్లైతే ఈ విషయం మనకు బోధ పడుతుంది. అందుకే ప్రభుత్వాలు ప్రతిదీ రాజకీయ కోణంలో కాకుం డా భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా ఆలోచించి రోడ్డు మరమ్మత్తులను పూర్తిచేయాలి. అలాగే మనమంతా బాధ్యతగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com